కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్నసిరిసిల్ల
మంగళవారం 1, ఆగష్టు 2023 16 పేజీలు



# ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి



- హాజరు శాతం తక్కువ ఉన్న విద్యార్థులకు విద్య పట్ల ఆసక్తి మెరుగు పరచాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

పాఠశాలలోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యా బోధన జరపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పెద్దపల్లిలోని ప్రగతి నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ కాన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.

2 లో..

# దోమల బెడదతో బెంబేలెత్తుతున్న జనం



- నివారణ చర్యలపై దృష్టిసారించిన వైద్య సిబ్బంది
- ఆయిల్ బాల్స్‌తో దోమల అరికట్టేందుకు కృషి
- సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తమైన అధికారులు

కరీంనగర్, ప్రభాతవార్త

వర్షాలతో వాతావరణంలో మార్పు వచ్చింది. అధిక వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. వీధులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తూ దుర్వాసన వస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు ముసురుతున్నాయి. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామ పంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. వీధుల్లో చెత్త పేరుకు పోయి దోమలు, ఈగలు ముసురు తున్నాయి. దోమల బెడద తీవ్రమవడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామం లో చూసినా సాయంత్రం 5, 6 గంటలు కాగానే దోమలు ప్రత్యక్ష మవు తున్నాయి.

వివరాలు 2 లో..

# అన్నదాత నోట మట్టికొట్టిన.. మానేరు వరద



వివరాలు 2 లో..

- వెయ్యి ఎకరాల వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలు
- ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని రైతుల వేడుకోలు



మంథని - ప్రభాతవార్త

భూమిని నమ్ముకుని జీవించే రైతన్నకు అకాలవర్షం వరదల మూలంగా వరినాట్లు పెట్టిన వేలాది ఎకరాల్లో ఇసుకమేటలు వేసి పనికి రాకుండా పోవటంతో ఈ ఖరీఫ్ సీజన్‌తో తాము వ్యవసయం చేయకుండా అయిపొయిందని పెట్టుపడి పెట్టిన వేలాది రూపాయాలు మట్టిపాలైపోయాయని అన్నదాత అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి భారీ వర్షాలు వరదల మూలంగా మంథని మండలంలోని మానేరు పరివాహక గ్రామాలైన గోపాల్‌పూర్, చిన్నఓదాల, పెద్దఓదాల గ్రామాల్లోని వెయ్యి ఎకరాల వ్యవసాయ భూముల్లో రైతులు దుక్కిదున్ని నారుమళ్లు వేసుకునివరినాట్లు పెట్టుకొగా ఆకాల వర్షాలతో మానేరునదికి ఊహించని వరద రావటంతో మానేరు తీరం వెంబడి ఉన్న గ్రామాల్లో పంటపొలాల్లో ఇసుక మేటలు వేయటంతో నాటువేసి వరినారు కొట్టుకపోగా బారీగా ఇసుక మేటలు వేశాయి. తమ పోలాల్లో మోకాలి లోతు ఇసుక మేలు వేయటంతో పంటలు పండించుకునే పరిస్థితిలో లేమని వార ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరినాట్లు వేసి తమ పోలాల్లో ఏలాంటి ఆనవాళ్లు లేకుండా పోయాయని అంతా కొట్టుకపోగా వాటిస్థానంలో బారీగా ఇసుక మేటలు వేశాయి.

# గాడి తప్పిన రుక్మాపూర్.... సైనిక్ స్కూల్

- 8వ తరగతి విద్యార్థులను చితకబదిన ఇంటర్ విద్యార్థులు
- విషయ పొక్కకుండా గొప్యంగా ఉంచిన సైనిక్ స్కూల్ అధికారులు
- విద్యార్థులను ర్యాగింగ్ చేస్తున్న సీనియర్‌లు

చొప్పదండి ప్రభాతవార్త:

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి వారిని బావితరాలకు అందించి దేశ రక్షణలో తమవంతు పాత్ర అందించేలా విద్యార్థులను తయారు చేసే మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాల గాడి తప్పింది. విద్యార్థులు నిత్యం ఎదో ఒక రకంగా ఒకరికి ఒకరు దూషించుకోవడం వారికి పరిపాటి అయిపోయింది. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల క్రిందట 8వ తరగతి చదువుతున్న విద్యార్థులను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు చితకబదినట్లు తెలిసింది కాని ఈ విషయాన్ని గురుకుల ప్రిన్సిపాల్, డైరెక్టర్, సిబ్బంది గొప్యంగా ఉంచి తల్లిదండ్రులతో రాజీ ప్రయత్నాలు కొనసాగించారు.

- పట్టించుకోని సిబ్బంది
- ప్రిన్సిపల్, డైరెక్టర్ల మధ్య సమన్వయ లోపం
- అగ్రహం వ్యక్తం చేసిన తల్లిదండ్రులు

# ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణకు ఆహ్వానం

2 లో..



జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త :

ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు ఆగస్టు-5 వరకు పంపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.జిల్లాలోని గ్రామీణ,పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు.

# అన్నదాత నోట మట్టికొట్టిన మానేరు వరద

మంథని - ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** భూమిని నమ్ముకుని జీవించే రైతన్నకు అకాలవర్షం వరదల మూలంగా వరినాట్లు పెట్టిన వేలాది ఎకరాల్లో ఇసుకమేటలు వేసి పనికి రాకుండా పోవటంతో ఈ ఖరీఫ్ సీజన్‌తో తాము వ్యవసయం చేయకుండా అయిపోయిందని పెట్టుబడి పెట్టిన వేలాది రూపాయాలు మట్టిపాలైపోయాయని అన్నదాత అవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవలి భారీ వర్షాలు వరదల మూలంగా మంథని మండలంలోని మానేరు పరివాహక గ్రామాలైన గోపాల్‌పూర్, చిన్నఓదాల, పెద్దఓదాల గ్రామాల్లోని వెయ్యి ఎకరాల వ్యవసాయ భూముల్లో రైతులు దుక్కిదున్ని నారుమళ్ల వేసుకునివరినాట్లు పెట్టుకోగా ఆకాల వర్షాలతో మానేరునదికి ఊహించని వరద రావటంతో మానేరు తీరం వెంబడి ఉన్న గ్రామాల్లో పంటపొలాల్లో ఇసుక మేటలు వేయటంతో నాటువేసి వరినారు కొట్టుకపోగా బారీగా ఇసుక మేటలు వేశాయి. తమ పోలాల్లో మోకాలి లోతు ఇసుక మేలు వేయటంతో పంటలు పండించుకునే పరిస్థితిలో లేమని వార ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరినాట్లు వేసి తమ పోలాల్లో ఏలాంటి ఆనవాళ్ల లేకుండా పోయాయని అంతా కొట్టుకపోగా వాటిస్థానంలో బారీగా ఇసుక మేటలు వేశాయి. గోపాల్‌పూర్ గ్రామపంచాతీ పరిధిలో 400 ఎకరాల్లోని వ్యవసాయ భూముల్లో ఇసుక మేటలువేయగా చిన్న ఓదాల గ్రామంలో



600లకు పైగా ఎకరాల్లో పూర్తిగా ఇసుక మేటలు వేశాయి. వరినాట్లు పెట్టుకునే సమయానికి రైతుకు ఒక ఎకరానికి దాదాపు రూ.30వేలు ఖర్చు రాగా ప్రస్తుతం వరదల మూలంగా పెట్టిన వరినారు కొట్టుకపోగా పోలాల్లో భారీ స్తాయిలో ఇసుక మేటలు వేశాయి. తాము పోలాల్లో పేరుకపోయిన ఇసుక మేటలను తొలగించటానికి వేలల్లో ఖర్చు అవుతుందని తాము ఇసక మేటలుతొలగించి తిరిగి పంటలను వేసుకునే పరిస్థితిలో లేమని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గోపాల్‌పూర్, చిన్న ఓదాల గ్రామాలకు చెందిన రైతులు మాట్లాడుతూ తమ పోలాల్లోకి ఇసుక మేటలు భారీ స్తాయిలో పెట్టటానికి కారణం ఇక్కడి ఇసుక క్వారీల నిర్వాకమని వారు తెలిపారు. ఇసుక క్వారీలవారు పోలాల్లో గుట్టలు గుట్టలుగా ఇసుక కుప్పలను నిల్వ చేయటంతో మానేరు వరదలతో ఇసుక గుట్టలు కరిగిపోయి కింద ఉన్న వందలాది ఎకరాల్లో ఇసుకమేటలు వేశాయని వారు పేర్కొన్నారు. తాము ఇంత భారీ స్థాయిలో నష్టపోవటానికి కారణం ఇసుకక్వారీ నిర్వాహకులే కారణమని తమకు జరిగిన నష్టాన్ని ఇసుక క్వారీ నిర్వాహకులు భరించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. అదేవిధంగా ప్రభుత్వం రెవెన్యూ, వ్యవసాయ అధికారులతో కలిసి మానేరు తీరం వెంబడి నష్టపోయిన వ్యవసాయ భూములను వెంటనే సర్వే చేయించి రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అదేవిధంగా భారీవర్షాలు వరదల మూలంగా మానేరు నది ఉప్పొంగటంతో తీర గ్రామాల్లో వందలాది విద్యుత్ స్థంబాలు నేలకొరిగాయిని వాటితో పాటు విద్యుత్ వైర్లు తెగిపోవటంతో పాటు వందలాది విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు కొట్టుకపోయాయి. దీనితో మానేరు నది తీరంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరాలేకుండా పోయింది. రైతులకు విద్యుత్ సరఫరా లేక పోవటంతో మిగిలిన పంటలు బీడ్లుగా మారే ప్రమాదం ఉంది. వెంటనే విద్యుత్ అధికారులు కొట్టుకపోయిన విద్యుత స్థంబాలను తిరిగి నెలకొల్పి విద్యుత్ వైర్లను, ట్రాన్స్‌ఫార్మర్లను ఏరా ్పటు చేయాలని రైతులు కోరుతున్నారు.

# గాడి తప్పిన రుక్మాపూర్ సైనిక్ స్కూల్

చొప్పదండి ప్రభాతవార్త:

**మొదటి పేజీ తరువాయి :** విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి వారిని బావితరాలకు అందించి దేశ రక్షణలో తమవంతు పాత్ర అందించేలా విద్యార్థులను తయారు చేసే మండల పరిధిలోని రుక్మాపూర్ సైనిక్ పాఠశాల గాడి తప్పింది. విద్యార్థులు నిత్యం ఎదో ఒక రకంగా ఒకరికి ఒకరు దూషించుకోవడం వారికి పరిపాటి అయిపోయింది. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల క్రిందట 8వ తరగతి చదువుతున్న విద్యార్థులను ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు చితకబదినట్లు తెలిసింది కాని ఈ విషయాన్ని గురుకుల ప్రిన్సిపాల్, డైరెక్టర్, సిబ్బంది గోప్యంగా ఉంచి తల్లిదండ్రులతో రాజీ ప్రయత్నాలు కొనసాగించారు. విద్యార్థుల తల్లిదండ్రులు అందించిన విశ్వాసనీయ సమాచారం మేరకు వివరాలు... 8వ తరగతి విద్యా ర్థులను ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరం విద్యార్థులు అకారణంగా చితకబాదారు. ఈ విషయం బాదిత విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో వారు రుక్మాపూర్ సైనిక్ స్కూల్‌కు వచ్చి వారు ఆందోళనకు దిగారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులపై కేసు పెడతామని వారు ఆందోళన చేయగా, వారి మధ్య సైనిక్ స్కూల్ అధికారులు రాజీ ప్రయత్నాలను చేశారు. ఈ నేపథ్యంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు రామ్‌దాస్, ప్రేమ్‌సాయిలకు ట్రాన్స్‌ఫర్ సర్టిఫికెట్లను ఇచ్చి పంపిస్తామని వారు తెలిపినట్లు తెలిసింది. ఇదిలా ఉండగా గత కొద్ది కాలంగా ప్రిన్సిపాల్‌కు డైరెక్టర్‌కు సరియైన సమన్వయం లేదని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. రుక్మాపూర్ సైనిక్ పాఠశాల సిబ్బందిపై తక్షణ చర్యలు తీసుకునివర్యటనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రమాదేవి, టీచర్స్ అనిత, రమ్య తదితరులున్నారు.

# దోమల బెడదతో బెంబేలెత్తుతున్న జనం

కరీంనగర్ జూలై 31 ప్రభాతవార్త

**మొదటి పేజీ తరువాయి :** వర్షాలతో వాతావరణంలో మార్పు వచ్చింది. అధిక వర్షాలకు భూగర్భ నీటి మట్టం పెరిగింది. వీధులన్నీ చిత్తడిమయంగా మారాయి. మురుగు కాలువల్లో ఇప్పటికీ వరద నీరు ప్రవహిస్తూ దుర్వాసన వస్తుంది. మురుగు కాలువలను శుభ్రం చేయకపోవడంతో దుర్వాసన రావడంతో పాటు దోమలు ముసురుతున్నాయి. రోజు రోజుకు దోమల బెడద తీవ్రమవుతుంది. దీంతో జనం ఇబ్బందులు పడక తప్పడం లేదు. గ్రామపంచాయితీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో మురుగు కాలువలు, వీధులను శుభ్రం చేసే నాధుడే కరువయ్యారు. వీధుల్లో చెత్త పేరుకుపోయి దోమలు, ఈగలు ముసురుతున్నాయి. దోమల బెడద తీవ్రమవడంతో జనం ఆందోళన చెందుతున్నారు. వర్షాలకు ఒక వైపు సీజనల్, అంటు వ్యాధులు ప్రబలనున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని మరో వైపు ప్రభుత్వం, అధికారులు సూచిస్తుండగా దోమల బెడద మాత్రం తీరడం లేదని ప్రజలు వాపోతున్నారు. జిల్లాలోని 23 మండలాల్లో 475 గ్రామాలు ఉన్నాయి. ఏ గ్రామంలో చూసినా సాయంత్రం 5, 6 గంటలు కాగానే దోమలు ప్రత్యక్షమవుతున్నాయి. ఉదయం 8, 9 గంటల వరకు కూడా దోమల ఇళ్లలోనే ముసురు తుండడంతో వ్యాధుల బారిన పడతామేమోనని జనం ఆందోళన చెందుతున్నారు. సీజనల్ వ్యాధులు దగ్గు, జలుబు, గొంతు నొప్పి, జ్వరం, కడుపు నొప్పి, వాంతులు, విరేచనాలు, శ్వాసకోశ సమస్యలు సీజనల్ వ్యాధులుగా చెప్పవచ్చు. వర్షాకాలంలో మలేరియా, డెంగ్యూ జ్వరం, టైఫాయిడ్ జ్వరంతో పాటు హెపటైటిస్-ఎ వ్యాధులు వెలుగు చూస్తుంటాయి. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరు ఈ వ్యాధుల బారిన పడే అవకాశం ఉంది. కలుషిత ఆహారం, మురుగు నీరు ఎక్కువ కాలం ఒకే చోట నిల్వ ఉండి వాటిపై దోమలు వాలడం ఈ వ్యాధులకు ప్రధాన కారణం. దోమలతో వ్యాపించే మలేరియా, డెంగ్యూ కొన్ని సందర్భాల్లో ప్రమాదకరంగా మారుతాయి. ముందుగా గుర్తించి అశ్రద్ద చేయకుండా చికిత్స చేయించుకోవాలి. దోమల బెడద రోజు రోజుకు తీవ్రమవడంతో జనం నివారణ చర్యలు తీసుకుంటున్నారు. చేతులను శుభ్రంగా కడుక్కుంటున్నారు. కలుషిత ఆహారం, తాగే నీటి విషయంలో జాగ్రత్త పడుతున్నారు. డయేరియా, టైఫాయిడ్, జ్వరం రాకుండా చర్యలు తీసుకుంటున్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు, జెట్ కాయిల్స్ వాడుతున్నారు. ఇళ్ల చుట్టూ పరిసరాల్లో మురుగు నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటున్నారు. నీటి పైభాగాన ఒక వలయంగా ఏర్పడుతుంది. ఈ క్రమంలో మురుగు నీటిపై దోమలు వాలకుండా ఉండాయని తద్వారా దోమలు పుట్టకుండా, వ్యాప్తి చెందకుండా నివారించవచ్చని వైద్య సిబ్బంది అంటున్నారు. గత సంవత్సరం కూడా పలు గ్రామాల్లో ఆయిల్ బాల్స్ తో దోమల బెడదను నివారించగలిగారు. ఈసారి కూడా దోమల బెడద నివారణలో భాగంగా ఒక వైపు వైద్య సిబ్బంది, మరో వైపు గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు, పంచాయితీ కార్యదర్శులు తగిన చర్యలు తీసుకుంటున్నారు.

## ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



**మొదటి పేజీ తరువాయి :** పాఠశాలలోని ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ వహించి, విద్యా బోధన జరపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. పెద్దపల్లిలోని ప్రగతి నగర్‌లో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులతో పాఠ్య అంశాలకు సంబంధించి పలు ప్రశ్నలకు అడిగి విద్యార్థుల విషయ పరిజ్ఞానం చదివే, రాసే సామర్థ్యాన్ని కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు ఇచ్చిన సమాధానాలు, చదివే, రాసే సామర్థ్యం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాలలో అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించిన కలెక్టర్ తక్కువ అటెండెన్స్ ఉన్న విద్యార్థులపైకై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ వహించి, వారి తల్లిదండ్రులతో చర్చించి, పాఠశాలకు రెగ్యూలర్‌గా వచ్చే విధంగా హాజరు శాతం మెరుగు పరిచే విధంగా అవగాహన కల్పించాలని, పాఠశాలలో నిబంధనల ప్రకారం పేరెంట్, టీచర్స్ మీటింగ్ పకడ్బందీగా నిర్వహించాలని, విద్యార్థుల తల్లిదండ్రులు తప్పనిసరిగా పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.రమాదేవి, టీచర్స్ అనిత, రమ్య తదితరులున్నారు.

## ఆగస్టు 5 వరకు ఇంటింటా ఇన్నోవేషన్ ఆవిష్కరణకు ఆహ్వానం

### జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



**మొదటి పేజీ తరువాయి :** ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు ఆగస్టు-5 వరకు పంపాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని గ్రామీణ,పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత 5 సంవత్సరాలుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్,సృజనాత్మకతను ప్రోత్సహించడానికి తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహిస్తున్నాయని,ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఘనంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల, వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ ఆవిష్కరణ, విద్యార్థుల ఆవిష్కరణ, వ్యవసాయ రంగ ఆవిష్కరణలు, సూక్ష్మ చిన్న తరహా పరిశ్రమల ఆవిష్కరణలు మొదలగునవి అంగీకరించబడతాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు, 2 నిమిషాల వీడియోను, ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు, ఆవిష్కర్త పేరు, ఫోన్ నెంబర్, వయస్సు, ప్రస్తుత వృత్తి, గ్రామంపేరు, జిల్లాపేరు, తదితర వివరాలను సెల్ నంబర్ 9100678543 కు వాట్సాప్ చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేషన్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరితేది ఆగస్టు 5 అని, అందుకున్న దరఖాస్తుల నుండి మొదటి షార్ట్‌లిస్టు తరువాత 5 ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఆర్టీసీ పరిరక్షణకై, కార్మిక హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

### -అఖిలపక్ష పార్టీల పిలుపు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:



ఆర్టీసీ పరిరక్షణకై, కార్మికుల పని గంటలు తగ్గించాలని, ఖాళీగా ఉన్న ఆర్టీసీ ఉద్యోగాలను భర్తీ ఏయాలని సోమవారం సిపిఐ కార్యాలయం ఎల్లారెడ్డి భవన్‌లో సిపిఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ రౌండ్ టేబుల్‌ను ఉద్దేశించి సీపీఐ జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి, సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పద్మాకర్‌రెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోగిరెడ్డి, తెలుగుదేశం అసెంబ్లీ కన్వీనర్ కనకయ్య, సిపిఐ(ఎంఎల్) ప్రజాపంథ జిల్లా నాయకులు జిందం ప్రసాద్, ఎంప్లాయిస్ యునియన్ రీజినల్ సెక్రటరీ ఎన్‌కె రాజు హాజరై మాట్లాడుతూ.. ఆర్టీసీని ప్రజా రవాణా సంస్థగా కాకుండా, లాభాల సంస్థలుగా కేసీఆర్ ప్రభుత్వం చూస్తుందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల వల్ల ఆర్టీసీ మనగడే ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆరోపించారు. కార్మికులు వారి హక్కుల కోసం గతంలో 52 రోజులు సమ్మె చేస్తే 30 మందికి పైగా మరణిస్తే ముఖ్యమంత్రి తనకు నచ్చిన అనుభవం లేని ఉద్యోగులను ప్రగతిభవన్‌కు పిలిపించుకొని మీ యొక్క హక్కులను, సమస్యలను త్వరలో పరిష్కార మార్గం చూపుతామని చెప్పి, నేటికి పరిష్కరించకపోవడం సిగ్గు చేటు అన్నారు. కార్మిక హక్కుల సాధన కోసం, ఆర్టీసీ సంస్థ కాపాడుకోవడం కోసం ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని రౌంట్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీలు కార్మిక, ప్రజా సంఘాలు నిర్ణయించడం జరిగింది. ఈ సమావేశంలో అఖిలపక్ష పార్టీల నాయకులు, కార్మిక ప్రజా సంఘాల నాయకులు కసిరెడ్డి సురేందర్‌రెడ్డి, కాళిదాస్, మణికంఠరెడ్డి, కొయ్యేడ సృజన్‌కుమార్, పైడిపల్లి రాజు, కిన్నెర మల్లమ్మ, మచ్చ రమేష్, పిట్టల సమ్మయ్య, నలవాల సదానందం, పులి ఆంజనేయులు గౌడ్, మోహన్, వెన్న రాజ మల్లయ్య, కే.తేజదీప్‌రెడ్డి, ఎస్‌ఎం చారి, హరిబాబు, న్యాలపట్లరాజు, హేమంత్, నునావత్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులతో రాజకీయాలు చేయవద్దు

పెగడపల్లి – ప్రభాతవార్త :

ఆకాల వర్షాలతో నష్టపోయిన బాధితులను ఆదుకోవలసింది పోయి కాంగ్రెస్ నాయకులు చౌక బారు రాజకీయాలు చేస్తున్నారని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ శాలపల్లి బ్రిడ్జిని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మన్‌కుమార్ మంత్రి ఈశ్వర్, నాయకులు రమణరావును విమర్శించటం సరి కాదన్నారు. జడ్పీచైర్మన్‌గా మీరు అదికారంలో ఉండి కట్టించిన బ్రిడ్జి వరదలకు కొట్టుకపోయిందని ఎంత నాణ్యత చేసారో ప్రజలకు అర్థం అయిందన్నారు. గత తొమ్మిది సంవత్సరాల కాలంలో మండలానికి ఎన్ని డబుల్ రోడ్ల పనులు పూర్తి ఆయ్యాయో ప్రజలకు మేరుగైన రవాణ వ్యవస్థను ఏర్పాటు చేసింది మంత్రి హాయంలో కాద అన్నారు. 50 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం చేయని పనులు బిఆర్ఎస్ ప్రభుత్వంలో పూర్తి చేస్తున్నామన్నారు. మంత్రి ఈశ్వర్, నాయకులు రమణారావును విమర్శించే ఆర్హత కాంగ్రెస్ నాయకులకు లేదన్నారు. ప్రజలు మిమ్మల్ని గమనిస్తున్నారని ఎన్నికలలో కాంగ్రెస్ నాయకులకు బుద్ధి చెపుతరన్నారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు సమితి మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి మండల అధ్యక్షులు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండి వెంకన్న, సర్పంచ్‌లు కోరుకంటి రాజేశ్వర్



రావు, మేరుగు శ్రీనివాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ రాజు అంజనేయులు, నాయకులు గోలి సురేంధర్ రెడ్డి, కాశెట్టి సత్తయ్య, వెల్మ సత్యనారయణ రెడ్డి, భాస్కర్ రావు, సోల్లేటి సంతోష్, షేక్ షకీల్, రాజశేఖర్ గౌడ్, నరేష్, బత్తుల ప్రదీప్, కాశెట్టి వీరేశం, గంగాధర్ తదితరులు ఉన్నారు.

## మట్కా గేమ్ నడిపిస్తున్న నిందితుని అరెస్ట్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చంద్రశేఖర్ నగర్‌లో నాగ అక్షయ్ అనే వ్యక్తి తన ఇంటి వద్ద ఆన్‌లైన్‌లో మట్కా గేమ్ నడిపిస్తున్నాడని పక్కానమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. 4640 రూపాయల నగదు, ఫోన్ పే అమౌంట్ 11,431 రూపాయలు, రెండు బుక్స్, రెండు సెల్‌ఫోన్‌లను వారు స్వాధీనం చేసుకున్నారు. అతన్ని విచారించగా, గత సంవత్సరం నుంచి అమాయక వ్యక్తులకు మాయ మాటలు చెప్పి తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని మోసం చేస్తూ ఆన్‌లైన్‌లో మట్కా గేమ్ నడిపిస్తున్నాడని తెలిపినట్లు చెప్పారు. నిందితున్ని, స్వాధీనం చేసుకున్న వాటిని తదుపరి చర్యల నిమిత్తం గోదావరిఖని వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు.

## లక్ష ఆర్థిక సహాయానికి క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ప్రభుత్వం అందించే లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికరి మొహమ్మద్ మేరాజ్ మహ్మద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. దీని కోసం అర్హులైన క్రైస్తవులు ఆగస్టు 14లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. క్రైస్తవ కమ్యూనిటీకి చెందిన వారు 21 నుంచి 55 సంవత్సరాల వయస్సు లోపు గల వారు కుటుంబ వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతంలో లక్ష 50వేల లోపు, పట్టణ ప్రాంతాల్లో రెండు లక్షల లోపు ఉండాలని, ఆహార భద్రత కార్డు గానీ, తెల్ల రేషన్ కార్డు ఉండాలని, అర్హత కలిగిన క్రైస్తవ మైనారిటీ అభ్యర్థులు ఆగస్టు 14లోపు తమ దరఖాస్తులను సమర్పించాలని జిల్లా మైనారిటీ సంక్షేమాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

## ఆగస్టు 1న సదరం స్లాట్ బుకింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఆగస్టు 1న మంగళవారం ఉదయం 11.35గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి వి.శ్రీదర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 1న ఉదయం 11.35గంటల నుంచి మీ సేవ కేంద్రాల్లో స్టాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తు దారు దివ్యాంగుల రశీదులతోపాటు వికలాంగత్వ పరీక్షా కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫొటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని డిఆర్‌డిఓ శ్రీధర్ తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు కౌన్సెలింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.



రామగుండం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొంత కాలంగా నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ వాహనదారులకు ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ సిఐ టి.ప్రవీణ్ కుమార్ కౌన్సెలింగ్ ఇచ్చారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిగే అనర్థాల గురించి వారికి వివరించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో దొరికిన వారికి అధిక మొత్తంలో జరిమానాలు పడటమే కాకుండా, జైలు శిక్ష కూడా పడుతుందని, వారి లైసెన్స్‌ల రద్దు కొరకు సంబంధిత అధికారులకు సిఫారస్సు చేస్తామని హెచ్చరించారు. కౌన్సెలింగ్ అనంతరం సెకండ్ అడిషనల్ మెజిస్ట్రేట్

# నేరాలు-దారుణాలు



## గల్ఫ్‌లో ఉరేసుకున్న నిజామాబాద్ వాసి

### -విషాదంలో కుటుంబ సభ్యులు
### -బాధిత కుటుంబాన్ని అదుకోవాలంటున్న వైస్ ఎంపీపీ


కోనరావుపేట,ప్రభాతవార్త



ఉన్న ఊరిలో ఉపాధి లేకపోవడంతో ఎడారి దేశమైనా గల్ఫ్‌కు వెళ్లి కుటుంబాన్ని పోషించుకుందామని గంపెడ్ ఆశతో వెళ్లిన ఓ వలస కార్మికునికి అక్కడ కూడా నిరాశే ఎదురైంది. దేశం విడిచి వెళ్లిన ఆర్థిక ఇబ్బందులు తప్పకపోవడంతో మనస్థాపానికి లోనై గల్ఫ్‌లోనే ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మణ్(39)అనే వలస కార్మికుడు దుబాయ్‌లో తన గదిలో ఆదివారం ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మూడేళ్ల క్రితం కుటుంబాన్ని పోషించేకునేందుకు అప్పులు చేసి లక్ష్మణ్ దుబాయ్‌కు వలస వెళ్లాడు. అక్కడ పనికి తగ్గ కూలీ లభించకపోవడంతో తీవ్ర మనస్థాపానికి లోనైయ్యాడు. అదేవిధంగా గ్రామంలో ఉన్న ఎకరం భూమి తన పేరిట పట్టా కాలేదనీ, చేసిన అప్పులు తీరడం లేదు, ఇంటికి వస్తే అప్పుల వేధింపుల ఎక్కువ అవుతాయని మనోవేధనతో గదిలో తోటి కూలీలు పనులకు వెళ్లడంతో తాడుతో ఉరేసుకోని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పనులకు వెళ్లి గదికి వచ్చే సరికి లక్ష్మణ్ ఆత్మహత్య చేసుకున్న విషయం కుటుంబ సభ్యులకు ఫోన్‌లో సమాచారం అందించారు. ఈ విషయం విన్న కుటుంబ సభ్యుల రోధనలు మిన్నంటాయి. లక్ష్మణ్‌కు భార్య శకుంతల, కొడుకు మల్లికార్జున్‌లు ఉన్నారు. లక్ష్మణ్ మృత దేహాన్ని ఇంటికి తెచ్చేందుకు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్‌బాబు దృష్టికి తీసుకవెళ్లి,తర్వగా రప్పించేందుకు కృషి చేస్తానని వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత తెలిపారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అదుకోవాలని ఆమె కోరారు.

## విద్యుత్ షాక్‌తో వంగ రాజమల్లు మృతి

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండల కేంద్రంలో వంగ రాజమల్లు (59) వ్యవసాయ పనులకు వెళ్ళి ఒడ్డుపై నడుస్తూ కాలుజారి ట్రాన్స్‌ఫార్మర్ కు తగిలి విద్యుత్ షాక్ తో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కన్నీటి పర్యాంతమై విలపించారు. గ్రామంలో ఇవాళ, నిన్న అప్యాయంగా మాట్లాడిన రాజమల్లు మరణంతో తన బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, గ్రామ ప్రజలు ఆందోళన చెందారు. వంగ రాజమల్లు కుమారుడు వంగ అనిల్ ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## విద్యుత్ చౌర్యం కేసులలో ఇద్దరు నిందితులకు జరిమానా

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :

విద్యుత్ చౌర్యం కేసులో సోమవారం జగిత్యాల జిల్లా అదనపు న్యాయమూర్తి ఇద్దరు నిందితులకు జరిమానా విధించినట్లు ట్రాన్స్కో విజిలెన్స్ సిఐ స్వామి తెలిపారు.సిఐ స్వామి కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.సారంగాపూర్ మండలం బట్టపల్లి గ్రామానికి చెందిన కొక్కుల సురేష్,జగిత్యాల మండలం గుట్రాజ్‌పల్లి గ్రామానికి చెందిన బొక్కెనపెల్లి రమేష్ అనే ఇద్దరు వ్యక్తులు వారి ఇంటికి ఎలాంటి అనుమతి లేకుండా అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడగా విద్యుత్ అదికారులు పట్టుకొని వారిపై కరీంనగర్ విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.వారిపై మొదటి నేరం కింద 18 జనవరి 2019,08 మార్చి 2019న కేసులు నమోదు చేసి,రూ.1000 చొప్పున జరిమానా వేయగా నేరంను ఒప్పుకొని జరిమానా కట్టగా క్షమించి వదిలేసినట్లు తెలిపారు.తరువాత మరత అదే నేరస్తులు కొక్కుల సురేష్,బొక్కెనపెల్లి రమేష్‌లు 24 జూన్ 2019,రోజున వారి ఇంటికి అక్రమంగా విద్యుత్ చౌర్యానికి పాల్పడగా విద్యుత్ అధికారులు వారిపై విజిలెన్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారని తెలిపారు.వారిపై రెండవ నేరం కింద కేసు నమోదు చేసి కోర్టుకు పంపగా కోర్టులో నిందితులు నేరం చేసినట్లు ఒప్పుకోగా,వారికి జగిత్యాల జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్.నారాయణ నిందితులు కొక్కుల సురేష్‌కు రూ.93,390/-,బొక్కెనపెల్లి రమేష్‌కు రూ.50,562/- జరిమానా లేదా 6 నెలల సాదారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని కరీంనగర్ విజిలెన్స్ అండ్ ఎపిటిఎస్ ఇన్స్పెక్టర్ కె.స్వామి తెలిపారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లయితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు.సిఐ వెంట విజిలెన్స్ ఎస్‌ఐలు ఎ.నిరంజన్‌రెడ్డి,టి నరేష్ విజిలెన్స్ సిబ్బంది ఉన్నారు.

# నష్టపోయిన పోయిన వరద బాధితులను ఆదుకోవాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



గత వారం రోజుల క్రితం కురిసిన వర్షాలతో నష్టపోయిన వరద బాధితులకు ఇప్పటి వరకు ఎలాంటి సహాయక చర్యలు తీసుకోలేరని, కనీసం రోడ్లను మరమ్మత్తుల చేయలేరని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు బీజేపీ పక్షాన వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ పట్టణాధ్యక్షుడు దాసరి రాజశేఖర్ మాటాడుతూ గోడ కూలి మృతి చెందిన రజిత కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం కింద రూ. 10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలన్నారు. పలు వార్డుల్లో వర్షానికి రోడ్లు, డ్రైనేజీలు చెడిపోయాయని, వాటికి మరమ్మత్తులు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజమురళి, అధికార ప్రతినిధి తిరుమల వాసు, పీసరి నర్సయ్య, మహేష్, అశోక్, చాంద్, సాయిచంద్, నవీన్, సాయి, శ్రీనివాస్, సంతోష్, ప్రశాంత్, వెంకటస్వామి, వెంకట్, అజయ్, ఆనంద్, మహేష్, లవకుమార్, నవీన్, హర్షిత్, నిథిన్, అజయ్, మణి, రాహుల్, వంశీ తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి పరామర్శ



కథలాపూర్, ప్రభాతవార్త

మండలంలోని పోతారం గ్రామంలో మరణించిన మాజీ సర్పంచ్ ముష్కం సత్యనారాయణగౌడ్, మండల కేంద్రంలో మరణించిన పైడిమల్లి లక్ష్మీ కుటుంబాలను బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట సర్పంచ్‌లు గడీల గంగాప్రసాద్, జలేందర్, ఎంజి.రెడ్డి, ఎంపీటీసీ దొప్పల జలేందర్, మాజీ అధ్యక్షుడు కల్లెడ శంకర్, మాజీ ఎంపీటీసీ మామిడిల్లి రవి, గ్రామ శాఖ అధ్యక్షుడు అన్నారపు నర్సయ్య, నాయకులు పిట్టల రాజం, శ్రీనివాస్, జలేందర్‌గౌడ్, శేఖర్, హరీష్‌రెడ్డి, శ్రీను, అరుణ్, నర్సయ్య, రమేష్, గంగలక్ష్మణ్, నాగరాజు, నారాయణ, వెంకటేష్ తదితరులున్నారు.

## పూర్తిస్థాయిలో ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త :



జిల్లాలో పూర్తిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ బొర్కడే హేమంత్ సహ దేవరావు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్‌తో కలిసి సిర్పూర్ ఆసిఫాబాద్ నియోజకవర్గాలలోని సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో వచ్చే సాధారణ శాసనసభ ఎన్నికలకు జిల్లాలు చేపట్టవలసిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పూరిస్థాయి ఏర్పాట్లతో ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉండేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. సెక్టార్ జోనల్ అధికారులుగా నియమించబడే అధికారులు తమ సెక్టార్ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి చేపట్టవలసిని పనులను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. సమస్యాత్మక , అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని తెలిపారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో 584 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, 78 రూట్లను ఏర్పాటు చేసి 78 మంది రూట్ అధికారులను నియమించడం జరిగిందని, అధికారులు వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి నెలకొన్న సమస్యలను గుర్తించి నివేదిక అందించాలని ఆదేశించారు. ఎన్నికల సంఘం నియమ నిబంధనలకు లోబడి ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పి అచ్చేశ్వర్‌రావు, ఆర్‌డిఓ రాజేశ్వర్, సీఐలు, ఎస్ఐలు, తహసీల్దార్లు, జోనల్ అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ ప్రభుత్వానికి పిండం పెట్టిన జువ్వాడి

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వచ్చిన వరదలు ఎదుర్కోవడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ప్రజలంతా అనేక ఇబ్బందులు పడ్డారని కాంగ్రెస్ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అన్నారు. ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు స్థానిక వాగు ప్రాంతంలో తెలంగాణ ప్రభుత్వానికి పిండం పెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ ముందుగానే హెచ్చరించినప్పటికీ తెలంగాణ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉండి ముందుగా సన్నంద్ధం కాలేదని, ప్రజలను ఆదుకోలేదన్నారు. వరద బాధితులకు సరైన పునరావసం కూడా కల్పించలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు కొంతం రాజం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఏఏ.నయీం, కార్యదర్శి భాజన్న, యూత్ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్‌రెడ్డి, రిజ్వాన్, నాయకులు సదానందచారి, భాస్కర్, బారి, సలీం, ప్రశాంత్, ఆయూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ అడ్మీషన్ల గడుపు పెంపు

ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రభుత్వ రంగ, ప్రైవేటు జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విదార్థులు చేరడానికి అడ్మీషన్ల గడువును ఆగస్టు 5వ తేదీ వరకు పెంచినట్లు జిల్లా మాధ్యమిక విద్యాధికారి డాక్టర్ శ్రీధర్ సుమన్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్టంలోని జూనియర్ కళాశాలల్లో విద్యార్థులు మొదటి సంవత్సరం అడ్మీషన్ చేరడానికి జూలై 31 వరకు మాత్రమే గడువు ఉందని వరుసగా కురిసిన భారీ వర్షాల కారణంగా విద్యార్థుల సౌలభ్యం కొరకు ఈ గడువును ఆగస్టు 5వ తేదీ వరకు డిగించినట్లు తెలిపారు. రెగ్యూలర్ ఇంటర్ అడ్మీషన్ల కొరకు టి.సి తప్పనిసరిఅని స్పష్టం చేశారు. ఇంటర్ బోర్డు కార్యదర్శి నవీన్ మిట్టల్ ఆదేశాల మేరకు ప్రైవేటు జూనియర్ కళాశాలలో అడ్మీషన్ పొందగోరే విద్యార్థులు గడువు తేదీ ముగిసిన తర్వాత ఆగస్టు 6 నుండి 16వ తేదీల్లో రూ. 500 లేట్ ఫీజ్ చెల్లించాల్సి ఉంటుందని ఈ నేపథ్యంలో ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మీషన్ల ప్రక్రియ గడువు తేది ఆగస్టు 5 లోగా పూర్తి చేయాలని సూచించారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల వంట వార్పు

దహెగాం, ప్రభాతవార్త :

దహెగాం మండల కేందంలో మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 26వ రోజుకు చేరుకున్న సందర్భంగా జిపి కార్మికులు సోమవారం వంట వార్పు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు సంద రమేష్ మాట్లాడుతూ ఇన్ని రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేదని,ప్రభుత్వం నుండి స్పష్టమైన హామీ ఇచ్చే వరకు సమ్మెబాట వీడమని అన్నారు.

## నష్టపోయిన వారిని ప్రభుత్వం ఆదుకోవాలని వినతి

కోరుట్ల, ప్రభాతవార్త



ఇటీవల పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు వార్డుల్లో నీట మునిగిన, పలు ప్రాంతాల్లో కూలిపోయిన ఇండ్లకు ప్రభుత్వం నుండి నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరుతూ మున్సిపల్ సమావేశ మందిరంలో ఎమెమ్మల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావుకు బీజేపీ కౌన్సిలర్లు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ కౌన్సిలర్లు మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వరాలయం వద్ద గోడ కూలి చనిపోయిన మహిళ కుటుంబ సభ్యులను అన్ని విధాలుగా ఆదుకొని వారి కుటుంబ సభ్యులకు ఒకరికి ప్రభుత ్వ ఉద్యోగం కల్పించాలన్నారు. పట్టణంలో అతిసుందరంగా నిర్మించిన స్మశాన వాటిక వర్షాలకు కూలిపోవడం బాధాకరమన్నారు. కమీషన్ల కోసం ఆశపడకుండా నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు చేపట్టాలన్నారు. మద్దుల చెరువులోకి వచ్చే నీటి ప్రవాహాన్ని తగ్గ ంచే విధంగా చూడాలని మున్సిపాల్ ఇంజనీర్లను కోరామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కౌన్సిలర్లు శీలం జయలక్ష్మీ, దాసరి సునీత, మొలుమూరి అలేఖ్య, మాడవేని నరేష్, పెండెం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## పేద వారికి పుస్తకాల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



పట్టణంలోని శ్రీవేంకటేశ్వర ఆలయం సమీపంలో ఉంటున్న ఒక దివ్యాంగుడు పేదవారికి పుస్తకాలు పంపిణీ చేసి ఔదార్యం చాటుకునా ్నడు. దివ్యాంగుడు కొకొ ్డండ రాజేందర్ అనే వ్యక్తి తనకు ప్రభుత్వం ఇస్తున్న పెన్షన్ డబ్బులతో సుమారు 10మంది పేద విద్యార్థులకు నోట్‌బుక్స్, పుస్తకాలు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా పుస్తకాలు కావాల్సిన నిరుపేదలుంటే తనకు సంప్రదిస్తే పుస్తకాలు అందజేస్తానన్నారు.

## విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త



విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తపస్ ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తపస్ కోరుట్ల మండలాధ్యక్ష, కార్యదర్శులు గాడిపెల్లి అంజయ్య, దాసరి రమేష్‌లు మాట్లాడుతూ విద్యారంగంలో సమస్యలకు పరిష్కారం దొరకని సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ వినతి చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అందె శివప్రసాద , పిస్క రమేష్, విష్ణు, మోహన్‌రెడ్డి, శ్రీమన్నారాయణ, సురేందర్ పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# అధిక మాసంలో శ్రీమన్నారాయణుడుని పూజిస్తే రెట్టింపు ఫలితం

-బ్రహ్మశ్రీ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి అభిభాషణ

-జగిత్యాలలో ప్రారంభమైన శ్రీమద్భాగవత సప్తాహం

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



అధికమాసమైన పురుషోత్తమ మాసంలో శ్రీమన్నారాయణ మూర్తి లీలా వైభవ అమృతాన్ని ఆశ్వాదించడం వల్ల రెట్టింపు ఫలితాన్ని పొందవచ్చని శృంగేరి శారదాపీఠం ఆస్థాన పౌరానికులు,పురాణ ప్రవచన నిధి బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపల్లి సంతోష్‌కుమార్ శాస్త్రి అన్నారు.జగిత్యాల పట్టణంలో అధిక శ్రావణ మాసం (పురుషోత్తమ మాసం)ను పురస్కరించుకొని సోమవారం నుండి ఆదివారం వరకు ప్రతిరోజు ఉదయం,సాయంత్రం రెండు పూటలు పూటూరి అశోక్‌బాబు,రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో స్థానిక వాసవీ గార్డెన్స్‌లో బ్రహ్మశ్రీ డాక్టర్ బాచంపెల్లి సంతోష్‌కుమార్ శాస్త్రిచే శ్రీమద్భాగవత సప్తాహ ప్రవచన కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సంతోష్ కుమార్ శాస్త్రి అభిభాషణ చేస్తూ అధిక మాసంలో ధర్మమార్గంలో పరమాత్ముడు మనలను నడిపించి మళ్లీ పునర్జన్మ లేకుండా ఉండే భాగ్యాన్ని పరమాత్ముడు కల్పిస్తాడని పేర్కొన్నారు.అధికమాసంలో భాగవతాన్ని వినడం,భగవన్నామమన్ని స్మరించడం వల్ల,జపం, ధ్యానం,దానం చేసిన దానికంటే మంచి ఫలితం ఇస్తుందని పురాణ ప్రవచనం చెబుతోందన్నారు. అరుదుగా వచ్చే అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సంతోష్ కుమార్ శాస్త్రి పిలుపు నిచ్చారు.అంతకుముందు భాగవత గ్రంథాలయ అయ్యప్ప దేవాలయం నుండి సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం వరకు మంగళ వాయిద్యాలతో సంతోష్‌కుమార్ శాస్త్రి,పుటూరి అశోక్‌బాబు రమాదేవి దంపతులు తీసుకురాగా వివిధ ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ జ్యోతిష్య,వాస్తు శాస్త్ర పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాల చార్యకౌశిక,తిగుళ్ల విషుశర్మ,పాలెపు చంద్రశేఖర్‌శర్మ, మహాదేవశర్మ, కోటగిరి చంద్రశేఖర్,తవుటు రాంచంద్రం,పాంపట్టి రవీందర్,సత్యవతి,జగన్,ఓంకార్‌నాథ్,సుధాకర్,వ హిళలు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ఎమ్మార్వో మధుకర్‌కు ఆర్డీవోగా పదోన్నతి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల తహశీల్దార్ మధుకర్‌కు మెట్‌పల్లి ఆర్డీవోగా పదోన్నతిపై వెళుతున్న సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో మధుకర్‌ను, గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కాంపెల్లి హనుమండ్లు శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మల్లన్నపేట్ సర్పంచ్ సిద్దికి మల్లారెడ్డి,గోవిందపల్లి సర్పంచ్ మల్లారెడ్డి,పుట్టపాక సత్తన్న,గోవిందపల్లి జీవన్,ఆకుల నగేష్ పాల్గొన్నారు.

## ఎంపిటిసి స్వంత ఖర్చులతో చెత్తాచెదారం తొలగింపు

వెల్గటూర్,ప్రభాతవార్త :



వెల్గటూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని డి 53 ఎస్సారెస్పీ కెనాల్ చెత్తాచెదారంతో నిండి ఇటీవల కురిసిన వర్షాలకు నీరు నిలిచి దుర్గంధం వెదజల్లి కాలనీ వాసులు ఇబ్బందులకు గురికావడంతో సోమవారం స్థానిక ఎంపిటిసి పెద్దూరి హరికభరత్ తన సొంత డబ్బులు వెచ్చించి జెసిబి సహాయంతో కెనాల్‌లోని చెత్తాచెదారం తొలగించి ఔదార్యాన్ని చాటుకున్నారు.కొన్ని ఏళ్లనాటి చెత్తాచెదారాన్ని తొలగించినందుకు కాలనీవాసులు ఎంపిటిసి హరికభరత్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రంగు తిరుపతి,ఉపాధ్యక్షుడు గుండ జగదీశ్వర్,గాజుల సుమన్ తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

కొడిమ్యాల,ప్రభాతవార్త :



కొడిమ్యాల మండలంలోని కొండాపూర్ గ్రామానికి చెందిన ఊటుకూరి ధర్మేంధర్ గౌడ్(43) ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణించాడు.మృతుని కుటుంబంలో ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు కలరు.కొండాపూర్ గ్రామానికి చెందిన సిఐ గుడి పవన్‌రెడ్డి,గుడి మధుసుధన్‌రెడ్డి,ఎస్సైలు గుడి భరత్‌రెడ్డి,గుడి అనిల్ రెడ్డిలు 5000 చొప్పున మొత్తం 20 వేలు రూపాయలు సోమవారం రోజున మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో గుడి మల్లికార్జున్‌రెడ్డి,గుడి రఘుపతిరెడ్డి,చిలువేరి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :




జగిత్యాల పట్టణ 7వ వార్డుకు చెందిన దేశెట్టి గంగన్న పొలం పనుల నిమిత్తం వెళ్లి గుండెపోటుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట మున్సిపల్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్ వల్లేపు రేణుక,మొగిలి నాయకులు దావ సురేష్,సాంబారి గంగాధర్,ఏనుగుల రాజు,సంతోష్‌రావు ఉన్నారు.

## తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

కల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుపోవాలని కోరుతూ సోమవారం బిజెపి నాయకులు తహసీల్దార్ కార్యాలయం కార్యాలయంలో తహసీల్దార్ సుధాకర్‌కు వినతిపత్రం అందజేశారు. పెద్దపల్లిలో బస్సు డిపో ఏర్పాటు చేయాలని, తారుపెల్లి మిర్జాంపేట మధ్యలో ఉన్న నక్కల వాగు పై నిర్మించాలని బ్రిడ్జి నిర్మించాలని,అర్హులైన వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని,నిరుపేదలకు డబుల్ బెడ్ రూములు ఇవ్వాలని,వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహార ఇవ్వాలని,వారికి పెన్షన్ ఇవ్వాలని కోరుతూ వినతిపత్రం అందజేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు చిలువేరు సంపత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాచకెఉలు తోట శ్రీధర్,దాసరి రాజు,దాసరి కృష్ణ,నాగరాజు,బాలసాని పటేల్,గోపగోని రమేష్,నరేష్,పిల్లల మర్రి శ్రీరాములు,మేకల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జూలపల్లి ఆరోగ్య కేంద్రంలో నార్మల్ డెలివరి

ఎలిగేడు, ప్రభాత వార్త:



జూలపల్లి మండలం వడకపూర్ గ్రామానికి చెందిన రమ్య సోమవారం నార్మల్ డెలివరి అయినట్లు వైద్యాధికారి సంపత్ రెడ్డి తెలిపారు. చంద్రపూర్ జిల్లా బల్లార్ష కు చెందిన రమ్య తన పిన్ని ఇంట్లో ఉండి నొప్పులు రావడంతో జూలపల్లి ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వెళ్లగా వైద్యులు పరీక్షలు చేసి నార్మల్ డెలివరి చేసినట్లు తెలిపారు. రెండవ కాన్పులో ఆడపిల్ల పుట్టిందని, తల్లి, శిశువు ఇద్దరు క్షేమంగా ఉన్నారని అన్నారు. వేల రూపాయలు ఖర్చు పెట్టి ప్రైవేటు హాస్పటల్ లో డెలివరి చేయించుకోకుండా అన్ని వసతులతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీలు చేయించుకోవాలని సూచించారు.

## మహిళా చట్టాలపై జిల్లా షీటీం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

మహిళల రక్షణపై వారి చట్టాలపై అవగాహన లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మహిళలపై జరిగే నేరాలపై పోలీసులకు సంప్రదించవలసిన తీరుపై,షీటీం యొక్క పనితీరు గురించి అంగన్వాడీ టీచర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా షీటీం,సిసిఎస్ ఇన్స్పెక్టర్ జి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహిళల రక్షణకై వారిపై జరుగు నేరాలను అరికట్టడమే లక్ష్యంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు షీటీం పనిచేస్తుందని తెలిపారు.మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా షీటీం నెంబర్‌కి 8712670783 ఫోన్ చేయాలని అన్నారు.సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ తదితర వినియోగాలపై జాగ్రత్తగా ఉండాలని అన్నారు.సైబర్‌నేరాలకు గురైనట్లయితే 1930కు లేదా 100కు వెంటనే కాల్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో షీటీం ఎస్సై వెంకటేశ్వర్లు,ఎఎస్సై వాలీబాగ్,మహిళా కానిస్టేబుల్‌లు,అంగన్వాడీ టీచర్స్ లు పాల్గొన్నారు..

## మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు ఆదేశించాలి

### కలెక్టర్‌ను కలిసిన కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,నాయకులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ ఎన్నికకు ఆదేశించాలని సోమవారం జగిత్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషను కలిసి వినతిపత్రం అందించారు.జగిత్యాల మున్సిపల్ చైర్మన్ పదవి రోస్టర్ విధానంలో బిసి మహిళకు రిజర్వ్ చేశారని తెలిపారు.బిసి క్యాటగిరికి చెందిన భోగ శ్రావణి రాజీనామా చేసిన తర్వాత ఉన్నత వర్గానికి చెందిన వైస్‌చైర్మన్‌ను జగిత్యాల మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు అప్పగించారని,దాదాపు ఆరునెలలు గడుస్తున్నా ఇంచార్జీ మున్సిపల్‌గా కొనసాగుతున్నారని,చట్టపరంగా బిసి మహిళకు దక్కాల్సిన చైర్మన్ పదవిని ఉన్నత వర్గానికి చెందిన వారికి అప్పగించడం సరికాదని లేకుంటే ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆందోళన చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తాటిపర్తి దేవేందర్‌రెడ్డి,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరినాగభూషణం,టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్,కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ దుర్గయ్య,మాజీ మున్సిపల్ వైస్‌చైర్మన్ మన్సూర్,కౌన్సిలర్ ఆసియా సుల్తానా,పుప్పాల అశోక్,మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్,నాయకులు గుంటి జగదీశ్వర్,వీరబత్తిని శ్రీనివాస్,ఎలిగేటి నరసయ్య,కమాల్, రఘువీర్‌గౌడ్, గుండా మధు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కార్ఖానగడ్డ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1993-94లో 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించడం జరిగింది. ఆటపాటలతో సందడి చేసుకోవడం జరిగింది. ముఖ్యంగా గురువులను ఆహ్వానించి, సన్మానించడం జరిగింది. ఈ సమ్మేళనంలో ఆహ్వానితులు, గురువులు సరలా, రమణారెడ్డి, జ్యోతిలక్ష్మి, పూర్వ విద్యార్థులు నాగరాజు, రాజ్‌కుమార్, ఆనంద్ రాజ్, సతీష్, నది మోదీన్, రామకృష్ణ, నరహరి, నవీన్‌రాజ్, సురేష్, శంకర్, సంపత్, మాధవి, సునీతశ్రీ, చరణ్ తదితర 45 మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## మరోచోట ప్యాక్స్ గోదాం నిర్మించండి

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

జాబితాపూర్ గ్రామంలో ప్రాథమిక సహకార వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో నిర్మించనున్న గోదాంను మరోచోట నిర్మించాలని జాబితాపూర్ గ్రామస్తులు కలెక్టర్‌ను ప్రజావాణిలో ఇచ్చిన ధరఖాస్తులో కోరారు.2007లో సర్వే నెంబర్ 479లో 5 ఎకరాల స్థలాన్ని ఐకెపికి కేటాయించారని,ఇదే స్థలంలో ప్యాక్స్ గోదాంను నిర్మిస్తున్నారని,అయితే ఈ సర్వే నెంబర్‌లో దాదాపు 150 ఎకరాల స్థలం ఉందని,ప్యాక్స్ గోదాంను మరోచోట నిర్మిస్తే గ్రామస్తులకు,రైతులకు రెండు ప్రయోజనాలు ఉంటాయని ఆ దిశగా నిర్ణయం తీసుకోవాలని ఉప సర్పంచ్ కుంట లక్ష్మారెడ్డి,మారిశెట్టి లక్ష్మణ్,హేమలత,మారిశెట్టి సతీష్,గంగాధర్,తోపాటు పలువురు కోరారు

మెటుపల్లి వార్త

# శీతల భవాని విగ్రహంను పూడ్చిపెట్టిన గుర్తు తెలియని దుండగులు

## ఆరెస్ట్ చేయాలని బంజారాల ధర్నా

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ మండల కేంద్రంలోని స్థానిక సోమన్న గుట్ట వెనకాల బంజారాలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఇష్టాంగా కొలిచే శీతల భవాని విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు బొంద తవ్వి పూడ్చి పెట్టిన సంఘటన సోమవారం చోటు చేసుకుంది. గత కొన్ని సంవత్సరాలుగా అంగరంగ వైభవంగా శీతల భవాని వేడుకలు ఘనంగా బంజారాలు జరుపుకుంటుండగా ఈ సంవత్సరం కూడా శీతల భవాని వేడులకు చేసుకుని వచ్చిన వారం తర్వాత మళ్ళీ వెళ్ళి చూసేసరికి విగ్రహాన్ని ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు భూమిని చదును చేసి గుంత తవ్వి పూడ్చి పెట్టినట్లు గుర్తించారు. ఇట్టి విషయం గుర్తించిన బంజారాలు వారి కుటుంబ సభ్యులతో సహా మల్లాపూర్ మండల కే ంద్రంలో ఉన్న భరతమాత విగ్రహం వద్ద సుమారు గంట పాటు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. నిందితులను వెంటనే ఆరెస్ట్ చేయాలని లేదంటే ఇట్టి ధర్నా ఇలాగే కొనసాగుతుందని తెలిపారు. ఎంత సేపటికి ధర్నా విరమించకపోవడంతో ఎస్సై నవీన్ కుమార్ సంఘటన స్థలానికి చేరుకుని నిందుతులను వెంటనే గుర్తించి పట్టుకుంటామని సర్ది చెప్పడంతో బంజారాలు ధర్నా విరమించారు. కాగా నిందితులను వెంటనే గుర్తించి ఆరెస్ట్ చేయకపోతే మల్లాపూర్‌లోనే కాకుండా గ్రామ గ్రామాన ధర్నాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈమేరకు మాజీ జడ్పిటిసి ఏలాల జలపతిరెడ్డి మాట్లాడుతూ ఇట్టి విషయం లా అండ్ అర్డర్ సమస్య కాకుండా స్థానిక ఆర్డిఒ, డిఎస్పి చొరవ తీసుకుని యధావిధిగా బంజారా కులదైవమైన శీతల భవాని విగ్రహాలను ఏర్పాటు చేసి నిందితులను గుర్తించి చర్యలు తీసుకోవాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని తెలపారు.

## గంగపుత్రులను ప్రభుత్వం ఆదుకోవాలి

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మల్లాపూర్ మండల కేంద్రంలోని పెద్ద చెరువు, బొనప్పల కుంటలలో భారీగా వరద నీరు చేరి కోతకు గురై గండి పడ్డాయి. దీంతో చెరువులో ఉన్న నీళ్ళు, చేపలు కొట్టుకు పోవడంతో మత్స్యకారులకు జీవనోపాధి కొల్పోయామని సోమవారం మల్లాపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రవీంధర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ తమ జీవనోపాధి కొల్పోయిన చెరువులకు, కుంటలకు అతి భారీ వర్షానికి గండి పడి నీళ్ళు, చేపలు కొట్టుకుపోవడంతో తమకు జీవనోపాధి కరువైందని గంగపుత్రులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించాలని చెరువులకు పడ్డ గండిని వెంటనే పూడ్చి చెరువులను పునరుద్దరించాలని ఇచ్చిన వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల పవన్, గౌరవ సలహదారుడు చిన్నదేవయ్య, మత్స్య పారిశ్రామిక సహాకార సంఘ అధ్యక్షుడు ఎల్ల ఆశాలు, ఉపాధా ్యక్షుడు న్యావనంది లక్ష్మినారాయణ, ప్రధాన కార్యదర్శి ఎల్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేజ్‌వీల్స్‌తో కూడిన ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే కఠిన చర్యలు

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :**



కేజ్‌వీల్స్ తో కూడిన ట్రాక్టర్లను రోడ్లపై నడిపితే ట్రాక్టర్‌ను సీజ్ చేసి సంబంధిత ట్రాక్టర్ యాజమానిపై, డ్రైవర్‌పై క్రిమనల్ కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోబడునని మెట్‌పల్లి సిఐ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆయన మాట్లాడుతూ మెట్‌పల్లి డివిజన్ పరిధిలోని మెట్‌పల్లి, ఇబ్రహీంపట్నం, మల్లాపూర్, కోరుట్ల, కథలాపూర్, మేడిపల్లి మండలంలోని చాలా మంది ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్స్ వర్షకాల వరినాట్ల నేపథ్యంలో వారి ట్రాక్టర్స్ కి కేజివిల్స్ ను అమర్చి ఎటువంటి జాగ్రత్తలు పాటించకుండా ఇష్టానుసారంగా కెజివిల్స్ తో కూడిన ట్రాక్టర్‌లను రోడ్లపై నడుపుతూ కోట్ల రూపాయలతో నిర్మించిన రోడ్లను ధ్వంసం చేస్తూ ప్రజాధనంను వృథా చేస్తూ ప్రజా రవాణాకు ఇబ్బంది కలుగజేస్తున్నారాని తెలిపారు. ఈ విధంగా ఎవరైనా ట్రాక్టర్ యాజమానులు, డ్రైవర్స్ కెజివిల్స్ తో కూడిన ట్రాక్టర్‌లను రోడ్లపై నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు.

## నోట్‌బుక్‌ల పంపిణీ

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :**



ఇబ్రహీంపట్నం మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతి నుండి పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయబడిన ఉచిత నోట్‌బుక్‌లను సోమవారం మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నోముల లక్ష్మారెడ్డి, పాఠశాల ఎస్ఎంసి చైర్మెన్ నీరటి మల్లేష్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం అందజేయబడిన సౌకర్యాలను వినియోగించుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం మహేష్‌కుమార్, ఉపాధ్యాయులు లక్ష్మినారాయణ, రవీంధర్, సతీష్‌కుమార్, గణేష్, శిరీషలు పాల్గొన్నారు.

## రైతు భీమా ధరఖాస్తుల స్వీకరణ

**పెంచికల్‌పేట్ , ప్రభాతవార్త :**

ఎంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ గ్రామంలో కొత్తగా పాస్‌బుక్ మరియు కొత్తగా పోడు పట్టాలు వచ్చిన రైతుల నుండి భీమా కోసం దరఖాస్తులు స్వీకరించారు. పట్టాదారు రైతు మరణిస్తే రైతుభీమా ద్వారా నామినికి 5 లక్షల రూపాయలు రావడం జరుగుతుందని మరియు ఇప్పటి వరకు రైతు భీమా దరఖాస్తు చేసుకోని రైతులు ఆగసుటన 5 చివరి తేదీ కావున రైతులు తమ పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కాడ్డ, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్, దరఖాస్తు ఫారం స్వయంగా పట్టాదారు రైతు వచ్చి భీమా నమోదు చేసుకోవాలని ఏఈఓ లావణ్య తెలిపారు.

## గురుకుల పాఠశాలలో కళ్లకలక కలవరం

**తిమ్మాపూర్,ప్రభాతవార్త:**



తిమ్మాపూర్ మండలం రామక్రిష్ణకాలనీలోని మహాత్మ జ్యోతీరావు పూలే బీసీ గురుకుల పాఠశాల( గన్నేరువరం)లో 60 మంది విద్యార్దులు కళ్లకలక తో బాధపడుతున్నారు.కళాశాలలో 570 మంది విద్యార్దులు ఉన్నారు. వారిలో 60 మంది విద్యార్దులు కళ్లకలకతో ఇబ్బందిపడుతున్నారు .వారం రోజుల నుంచి కళ్లకలకతో ఇబ్బంది పడుతున్నారుఇక్కడ హెల్త్ సూపర్‌వైజర్ లేకపోవడంతో హస్టల్ నిర్వహకులే తాత్కలిక వైద్యం చేశారు.విద్యార్దులు9 వ తరగతి కి చెందిన అక్షయ్ అనే విద్యార్దితో డ్రాప్సు ఇప్పించి చికిత్స చేయిస్తున్న ఉపాద్యాయులు వారం రోజుల నుంచి ఇబ్బంది పడుతున్న విద్యార్దులను పట్టించుకోని అదికారులు,వైద్యసిబ్బంది కళ్లకలక వేగంగా ఒకరి నుంచి ఒకరికి సోకుతుందని తెలిసి నిర్లక్ష్యం ఉన్న ఉపాద్యాయులు విద్యార్దులకు ఇబ్బంది అవుతుందని తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వడంతో వచ్చి తీసుకెలుతున్నారు.కనీస బాద్యత లేకుండా వ్యవహరిస్తున్న గురుకుల పాఠశాల ఉపాద్యాయులు ఇంత నిర్లక్ష్యంగా ఉంటే పిల్లలను హస్టల్‌కు పంపడం ఎలా అని వారి తల్లీదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

## ఛలో కోరుట్లకు పద్మశాలీలు తరలిరావాలి

**మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :**



మెట్‌పల్లిలోని మార్కండేయ మందిరం కమ్యూనిటి హాల్‌లో పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో పట్టణ వాడకట్టు సంఘాల అధ్యక్ష, కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఇట్టి సమావేశంలో రాజ్యాంగ అధికార సాధన కోసం ఆగష్టు 13న కోరుట్లలో చేపట్టే కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్దభేరి పద్మశాలి ఆత్మగౌరవ సభ కార్యక్రమ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇట్టి పద్మశాలి రాజకీయ యుద్దభేరి పద్మశాలి ఆత్మగౌరవ సభ ఆహ్వాన కమిటి వారు మాట్లాడుతూ మెట్‌పల్లి పట్టణ అలాగే మెట్‌పల్లి మండలం, మల్లాపూర్ మండలం, ఇబ్రహీంపట్నం మండలం, కోరుట్ల మండలాలకు చెందిన పద్మశాలి కుల బాంధవులు ఆగష్టు 13న కోరుట్ల పట్టణంలో జరిగే రాజ్యాధికార సాధన కోసం చేపట్టిన ఛలో కోరుట్ల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటి సభ్యులు బవ్వ లక్ష్మినారాయణ, జిల్లా పద్మశాలి అధ్యక్షుడు రుద్ర శ్రీనివాస్, రాష్ట్ర పద్మశాలి నాయకులు, మాజీ సర్పంచ్ సాంబారి ప్రభాకర్, పట్టణ పద్మశాలి అధ్యక్షుడు ద్యావనపల్లి రాజరాం, భీమనాతి సత్యనారాయణ, భాస్కర్, డిచ్‌పల్లి ఎంపిపి గద్దె భూమన్న, కుల బాంధవులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మీషన్లు

**ఆసిఫాబాద్ రూరల్, ప్రభాతవార్త :**

జిల్లా కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో 6వ తరగతిలో 5 సీట్లకు 7,8,9వ తరగతుల్లో ఒక్కొక్కటి చొప్పున ఖాళీ అయిన సీట్లకు ఆగస్టు 1వ తేదీ (మంగళవారం) స్పాట్ అడ్మీషన్లు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ అబ్దుల్ ఖలీల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రాదాన్యత ఉంటుందని తెలిపారు.

## కలెక్టర్‌ను కలిసిన సీడబ్ల్యూసీ, మహిళా శిశు సంక్షేమ అధికారులు

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**



కరీంనగర్ జిల్లా కలెక్టర్ బి.గోపి ఐఎఎస్‌ను సోమవారం బాలల సంక్షేమ సమితి (సీడబ్ల్యూసీ), మహిళా శిశు సంక్షేమ అధికారులు కలెక్టర్ ఛాంబర్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ బాల సధనము, పిల్లలకు సంబంధించిన హోమ్స్, ఐసీపీస్, చైల్డ్ లైన్ 1098, సఖి, ఆపరేషన్ ముస్కాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ ధనలక్ష్మి, జిల్లా సంక్షేమ అధికారి సధ్యరాణి, సభ్యుల రేండ్ల కళింగ శేఖర్, రాధ, అర్చన, విజయ్, డిసిపీఓ శాంత, చైల్డ్ లైన్ 1098 కోఆర్డినేటర్ సంపత్, ఐసీపీస్ ఔట్రీచ్ వర్కర్ రమేష్, డాటా ఎంట్రీ ఆపరేటర్ కిషోర్, చైల్డ్ లైన్ 1098 టీం సాయికిరణ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:**

కరీంనగర్ టవర్ సర్కిల్ వద్ద తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ధర్నా నిర్వహించారు. ఏర్పాటు చేసి రూ.1000కోట్లను కార్పొరేషన్‌కు పేద ఆర్యవైశ్యుల కొరకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. 2018 ఎన్నికల మేనిఫెస్టోలో బిఆర్ఎస్ పార్టీ పొందుపరిచిన ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు ప్రభుత్వం చేయలేదని, వెంటనే ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి 1000 కోట్ల నిధులు విడుదల చేయాలని అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా నుండి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర మహాసభ అధ్యక్షులు ఉపాధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ, కన్న కృష్ణ, తొడుపునూరి కరుణాకర్, చందారాజు, జిల్లా అద్యక్షులు, అభ్యుదయ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళ సంఘాలు, వాసవి క్లబ్ మెంబర్స్ నగనూరి రాజేందర్, నవీన్, సాయి, నాగరాజు, సాయి కృష్ణ, నవీన్‌కుమార్, ఆర్యవైశ్య యువత పాల్గొన్నారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ ధర్నాకు మద్దతు ఇచ్చారు.

## రైతులపై అధికారులకు ఎందుకు చిన్న చూపు...?

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

ఇటీవల కురిసిన భారీ వర్షాలకు మల్లాపూర్ మండల కే ంద్రానికి చెందిన రైతాంగం భారీ నష్టపోయినప్పటికి వ్యవసాయ అదికారి ఇప్పటివరకు నష్టపోయిన పంట పొలాలను సందర్శించకపోవడం విచారకరం. అసలే వర్షాలు అలస్యంగా కురిసాయని తొందరపాటుతో రైతులు వరి నాట్లు నాటుకుని ఉన్న సమయంలో బారీ వానలు పడి పంట నష్టం వాటిల్లింది. ఇలా నష్టం వాటిల్లిన పంట నష్ టంను మండల కేంద్రంలో అంచనా వేయకపోవడం మండల కేంద్రంలోని రైతులలో ఓ ప్రశ్నగా మిగిలింది. సంబంధితాధికారులు ఇప్పటికైనా స్పందించి నష్టపోయిన పంట పొలాలను పరిశీలించి పంట నష్టంను ఓ అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటి వరకు మండల కేంద్రంలో పంట నష్టపోయిన రైతాంగానికి ఈ రకంగా అయిన సహాయ సహకారాలు అందేలా ప్రజాప్రతినిధులు, జర్నలిస్టులు తోడ్పాటు అందించాలని రైతులు కోరారు.

# రోడ్డెక్కిన కేజీవీల్స్..ధ్వంసమవుతున్న రోడ్లు

**-మైనర్‌లు నడుపుతున్న ట్రాక్టర్‌లు**

**-చోద్యం చూస్తున్న అధికారులు**

**కోనరావుపేట,ప్రభాతవార్త**

తారు రోడ్లు ధ్వంసం చేసేందుకు కేజీ వీల్స్ వేసుకోని ట్రాక్టరులు రోడ్డెక్కాయి. మైనరులు ట్రాక్టర్ లను నడుపుకుంటూ తారు రోడ్ల ను ధ్వంసం చేసే పనిలో పడ్డారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో రోడ్లు బాగు చేసి, రవాణా మెరుగు పరచాలనే ఉద్దేశ్యంతో లక్షల వ్యయం వెచ్చించి, తారు రోడ్లను నిర్మించింది. కానీ తారు రోడ్ల నిర్మాణం సంతోషం మూణ్నాళ్ల ముచ్చట చేసేందుకు కేజీ వీల్స్‌తో ట్రాక్టర్లన్నీ రోడ్డె క్కాయి. కోనరావుపేట మండలం నిజామాబాద్, మామిడిపల్లి, వెంక ట్రావుపేట, కొండాపూర్, బావు సాయిపేట, వట్టిమల్ల, నిమ్మపల్లి, కనగర్తి గ్రామాల్లో తారు రోడ్డు వేశారు. వాటి పై కేజీ వీల్స్ ట్రాక్టర్లు వెళ్లి రోడ్డంతా నాశనం చేస్తున్నారు. పొలాలు దున్నే సమయంలో ఇంటి దగ్గర నుంచే కేజీ వీల్స్‌ను ట్రాక్టర్‌కు బిగించుకోని వెళ్లడంతో రోడ్లు చెడిపోతున్నాయి. అదేవిధంగా డ్రైవర్లుగా మైనరులు పని చేయడంతో పూర్తిగా వారికి



అవగాహన లేకపోవడంతో ఇలాంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. రోజు రోడ్ల పై కేజీ వీల్స్‌తో ట్రాక్టరులు నడుస్తున్న పోలీస్‌లు పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తు న్నారు. ఇప్పటికైనా కేజీ వీల్స్ ట్రాక్టరులు రోడ్డు పై వెళ్లకుండా, మైనర్‌లు డ్రైవర్‌లు ఉండకుండా పోలీస్‌లు చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## సీయం కేసీఆర్,కేటీఆర్‌లకు పిండ ప్రధానం చేసిన కాంగ్రెస్

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**



టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌లకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పిండ ప్రధానం కార్యక్రమం నిర్వ హించారు మానకొండూర్ నియోజక వర్గం తిమ్మాపూర్ మండలం పొలంపల్లి గ్రామంలో కొట్టుకుపోయిన లోలెవల్ బ్రిడ్జి వద్ద కాంగ్రెస్ నాయకులతోకలిసి పిండ ప్రదానంచేసిన కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ.ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ భారీ వర్షాల కారణంగా అనేక గ్రామాల్లో రోడ్లు,లోలెవల్ బ్రిడ్జి కొట్టుకుపోయిన,చెరువులు తెగిన,పంటపొలాల్లో ఇసుక మేటలుపెట్టి రైతులు తీవ్రంగా నష్టపోయిన ఇప్పటి వరకు స్థానిక ఎమ్మెల్యే ప్రజా సమస్యలు పట్టించుకోలేదని,వర్షాల వల్ల రాకపోకలు నిల్చిపోయాయని,సరైన రోడ్డు మార్గం ,బ్రిడ్జిలు లేకతీవ్ర ఇబ్బందులు పడ్డారని అన్నారు.పొలంపల్లి ,మొగిలిపాలెం గ్రామాలకు బ్రిడ్జి మంజూరైనా టెండర్లు కాక పనులు చేయడంలేదని అదికారులు తెలిపారు.ఎమ్మెల్యే కమీషన్లకు బయపడివనులు చేయడానికి ఎవరు ముందుకురావడంలేదని,ప్రజా సమస్యలు పట్టించకోని ఎమ్మెల్యేకు రానున్న ఎన్నికల్లో ప్రజలు బుద్ది చెప్పాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి,జిల్లా అధికారప్రతినిధి ఎల్కపల్లి సంపత్,అశోక్ పాషా.ఎంపీటీసీ బండారి రమేషయువజన,కాంగ్రెస్ మండల అధ్యక్షులు చెన్నబోయిన రవి,మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు రెడ్డిగాని రాజు,గ్రామశాఖ అధ్యక్షులు గుంటి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓసిపి 3 షవల్స్ అండ్ డ్రిల్స్ సెక్షన్‌లో నూతన కమిటీ ఎన్నిక

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా ఓసిపి 3 ష వల్స్ అండ్ డ్రిల్స్ సెక్ష న్‌లో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూని యన్ నూతన కమిటీని సోమ వారం ఎన్ను కున్నారు. ఏఐటియుసి కేంద్ర మహాసభల సందర్భంగా ఈ కమిటీని ఎన్నుకున్నట్లు ముఖ్య అతిథిగా హాజరైన సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ప్రకాష్, బ్రాంచి కార్యదర్శి రాజారత్నం తెలిపారు. సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 16వ కేంద్ర మహాసభలు గోదావరిఖనిలో ఆగస్టు 25 నుంచి 27 వరకు జరుగుతాయని, దాని కంటే ముందు ఆర్జీ 2 బ్రాంచి మహాసభలు ఆగస్టు 16న జరుగుతాయని తెలిపారు. ఈ నేపథ్యంలో ఆర్జీ 2 ఏరియాలో నూతన కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరుగుతుందని తెలిపారు. కాగా ఓసిపి 3 ఎస్అండ్‌డి సెక్షన్ ఇన్‌ఛార్జిగా రెండవ సారి తౌటం రాజాసాగర్‌ను ఏకగ్రీవంగా ఎన్నోకోవడం జరిగిందని, అసిస్టెంట్ ఇన్‌ఛార్జిగా గన్ను మల్లేష్‌ను నియమించడం జరిగిందని తెలిపారు. ఆర్గనైజింగ్ సెక్రట రీలుగా రామ్ పండిట్ బాబు, వెంకటేష్‌లను ఎన్నుకున్నారు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అన్నా రావు, శ్యాంసన్, ఎజ్జ రాజయ్య, ఆవుల రవి కుమార్, జిగురు రవీందర్, కుమారస్వామి తదితరులున్నారు.

## గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**



గ్రామ పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం కార్యదర్శి ముషం రమేష్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా సమీకృత కార్యాలయం ఎదుట సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.గ్రామపంచాయితీ కార్మికులతో సిపిఎం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలపై చర్చించాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడికి గ్రామ పంచాయితీ కార్మికులు సిద్ధపడుతారని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎల్లా రెడ్డి, కార్యదర్శి కోడం రమణ, మోర అజయ్, మల్లారపు అరుణ్, శ్రీధర్, అశోక్, నర్సయ్య, పద్మ, సదానందం, రుప, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సీనియర్ సెక్యూరిటీ అధికారి

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 2 ఏరియా సీనియర్ సెక్యూరిటీ అధి కారిగా విధులు నిర్వహించిన పివి. రమణ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆర్జీ 2 ఏరియా సెక్యూరిటీ విభాగం ఆధ్వర్యంలో జిఎం కార్యాలయం ఆవరణలో పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిఎం ఎ.మనోహర్ హాజరై పదవీ విరమణ పొందిన పివి.రమణ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ మాట్లాడుతూ పివి.రమణ కిష్టమైన సెక్యూరిటీ విభాగంలో పని చేసి అందరి మన్ననలను పొందడం, అందర్ని కలుపుకొని పోయే వారని అన్నారు. 41 సంవత్సరాలు సింగరేణి సంస్థకు సేవలు అందించి, పదవీ విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఓసిపి 3 ప్రాజెక్ట్ అధికారి, అధికారుల సంఘం అధ్యక్షులు మధుసూదన్, ఎస్ఓటుజిఎం అబ్దుల్ సలీం, డిజిఎం పర్సనల్ అండ్ అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం సివిల్ ధనుంజయ, డిజిఎం ఐఈ మురళీకృష్ణ, పర్యావరణ అధికారి రాజిరెడ్డి, ఎస్ఇ పర్చేజ్ చంద్రరాజు, డిప్యూటీ మేనేజర్ క్వాలిటీ వెంకట మోహన్, సీనియర్ ఎస్టేట్స్ అధికారి సునీత, పర్సనల్ మేనేజర్ ఎస్.అనిల్ కుమార్, సీనియర్ పర్సనల్ అధికారి మండల శ్రీనివాస్, అన్ని విభాగాల ముఖ్య అధికారులు, జిఎం ఆఫీస్ సిబ్బంది తదితరులున్నారు. అదేవిధంగా ఆర్జీ 2 జిఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కూడా పదవీ విరమణ పొందిన పివి.రమణకు ఆత్మీయ సన్మానాన్ని ఈ సందర్భంగా జిఎం ఎ.మనోహర్ పివి.రమణను ఘనంగా సన్మానించారు.




## చెక్ డ్యాం, రోడ్ల పునరుద్ధరణ పనులు వేగవంతం

**కోనరావుపేట,ప్రభావార్త**



చెక్ డ్యాంలు, తెగిపోయిన రోడ్లు, కల్వర్టు పునరుద్ధరణ పనులను వేగవంతం చేస్తామని ఎంపీపీ చంద్రయ్యగౌడ్ అన్నారు. సోమవారం కోనరావుపేట మండలం వట్టిమల్ల, గొల్లపల్లి, నిమ్మపల్లి,మరిమడ్ల గ్రామాల్లో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన పొలాలను, చెక్ డ్యాంలు, తెగిపోయిన రోడ్లు, కల్వర్టులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కురిసిన వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అయిందని, తిరిగి కొద్ది రోజుల్లోనే ప్రజలు యధావిధంగా జీవనం సాగించేలా అన్ని చర్యలు తీసుకుంటామన్నారు. పొలాల్లో ఇసుక మేటలను వెంటనే తొలగించేలా ఇరిగేషన్ అధికారులు వెంటనే చర్యలు తీసుకుంటారని అన్నారు. తెగిన రోడ్లకు మరమ్మతులు చేసేలా అధికారులకు సూచించామన్నారు. నష్టపోయిన పంట పొలాలను నష్టం అంచనా వేసేందుకు ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులు చర్యలు తీసుకున్నారని అన్నారు. ఆయన వెంట ఇరిగేషన్ ఈఈ శ్రీనివాస్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మల్యాల దేవయ్య, ఉపసర్పంచ్‌ల ఫోరం కన్వీనర్ గోపు పర్శరాములు, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు ప్రతాపరెడ్డి, నాయకులు ఉన్నారు.

## ఆగస్టు 1న సదరం స్లాట్ బుకింగ్ చేసుకోండి

**ముత్తారం, ప్రభాతవార్త.**

ఆగస్టు 1న దివ్యాంగులు సదరం స్లాట్ బుకింగ్ చేసుకోవాలని ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. దివ్యాంగుల వైద్య నిర్ధారణ పరీక్షల కోసం ఆగస్టు 1న మంగళవారం ఉదయం 11.35 గంటల నుంచి మీ సేవా కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలని ఆయన సూచించారు. కొత్తగా సదరం సర్టిఫికేట్ కావాల్సిన వారు, తాత్కలిక సదరం సర్టిఫికేట్ ఉన్న వారు రెన్యూవల్ కోసం దరఖాస్తులు చేసుకోవాలని, శారీరక వైకల్యం ఉన్న వారు ఆగస్టు 3, 17 తేదీలలో నిర్వహించే క్యాంప్ స్లాట్ కోసం, దృష్టి లోపం ఉన్న వారు ఆగస్టు 10 నాటి స్లాట్ కోసం, మానసిక అంగ వైకల్యం, బుద్ధి మాన్యం ఉన్న వారు ఆగస్టు 14వ తేదీ స్లాట్ కోసం, వినికిడి లోపం గల వారు ఆగస్టు 24 నాటి స్లాట్ నమోదు కోసం ఆగస్టు 1న ఉదయం 11.35 గంటల నుంచి మీసేవా కేంద్రాల్లో స్లాట్ నమోదు చేసుకోవాలని, స్లాట్ బుకింగ్ అనంతరం మెడికల్ క్యాంప్‌లకు వచ్చే సందర్భంలో దరఖాస్తుదారు దివ్యాంగుల రశీదుతోపాటు వికలాంత్వ పరీక్ష కాపీ, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజ్ ఫోటో, వ్యక్తిగత మెడికల్ రిపోర్టులను తీసుకొని రావాలని ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ సూచించారు.

## పదవీ విరమణ పొందిన సీనియర్ మజ్దూర్‌కు సన్మానం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.**



ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ ఆఫీస్‌లో సీనియర్ జనరల్ మజ్దూర్ (డ్రిల్ హెల్పర్)గా విధులు నిర్వహించిన జోగినపల్లి రంగారావు దంపతులను ఐఎన్‌టియుసి ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు. యూనియన్ కేంద్ర కమిటీ సభ్యులు గడ్డం తిరుపతి యాదవ్, పిట్ సెక్రటరీ గునిగంటి వెంకటస్వామిలు పదవీ విరమణ పొందిన జోగినపల్లి రంగారావుకు శాలువా కప్పి, పూలబొకే అందజేసి సన్మానించారు. వారు కంపెనీలో చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పత్తెం రాజమౌళి, మునిమండ రామ్మూర్తి, సమ్మయ్య, గొట్టె రమేష్, మసాడి భాస్కర్, రిలే సీ ఉద్యోగులున్నారు.

## బాధితులకు సత్వర న్యాయం చేయాడానికి గ్రీవెన్స్‌డే కార్యక్రమం



### జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త**

ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి ప్రతి ఫిర్యాదుపై స్పందించి బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా గ్రీవెన్స్ డే ప్రతి సోమవారం ఉదయం 10గంటల నుండి 3గంటలకు వరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహిస్తామని జిల్లా ఎస్పి అఖిల్ మహాజన్ తెలిపారు.సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌డేలో ప్రజల నుండి 22 ఫిర్యాదులను జిల్ల ఎస్పి అఖిల్ మహాజన్ స్వీకరించారు.అనంతరం ఎస్పి మాట్లాడుతూ భూతగాదాలు అస్థి తగాదాల విషయంలో చట్ట ప్రకారం నిబంధనలకు అనుగుణంగా నడుచుకుంటు బాధితులకు సత్వర న్యాయం అందించే విధంగా చూడాలని అన్నారు.గ్రీవెన్స్‌డే ఫిర్యాదులు ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షంచుకుంటు ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందిసున్నామన్నారు.ప్రెండ్లీ పోలీసింగ్ నిర్వహిస్తూనే అసాంఘిక శక్తులు నేరస్థుల పట్ల కఠిన వైఖరి అవలంభిస్తూ శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా చూస్తామని అన్నారు.

## డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలి

**అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దు**

**రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జి.సుచరణ్**

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ తీసుకోవాలని అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్ నమ్మి మోసపోవద్దని రామగుండం నగర పాలక సంస్థ కమీషనర్ జి.సుచరణ్ ఒక ప్రకటనలో కోరారు. రామగుండం నగర పాలక సంస్థ నుంచి డి అండ్ ఓ ట్రేడ్ లైసెన్స్ పొందడానికి ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు నగర పాలక సంస్థశానిటేషన్ విభాగంలో నేరుగా లేదా శానిటేషన్ అధికారులను ఫోన్ నెంబర్లు 6309067393, 9866962708, 9640545663 ద్వారా సంప్రదించాలని కోరారు. జరిమానా మొత్తం పెరుగుతూ పోతున్నందున డిఅండ్ఓ ట్రేడ్ లైసెన్స్ పొందడానికి వ్యాపారస్తులు త్వరపడాలని కోరారు.

## అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలి



### సిఐ జగదీష్

**ఓదెల, ప్రభాత వార్త:**

అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే సమాచారం అందించాలని సిఐ జగదీష్ పేర్కొన్నారు. ఓదెల మండలం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోత్కపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కనగర్తి గ్రామంలో సోమవారం పెద్దపల్లి ఏసిపి మహేష్ పర్యవేక్షణలో సుల్తానాబాద్ సిఐ ఆధ్వర్యంలో 30 మంది అధికారులు, సిబ్బందితో కలిసి కమ్యూనిటి కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పత్రాలు లేని 25 బైక్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సిఐ జగదీష్ మాట్లాడుతూ.... నేరాల నిర్మూలన కోసం కమ్యూనిటి కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీస్ బాధ్యత అని, గ్రామాలలో కొత్త వ్యక్తులు, నేరస్థులు, షెల్టర్ తీసుకుని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. కొత్తవారు అద్దేకు వస్తే పూర్తి సమాచారం తీసుకోవాలని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకోని రావాలని లేదంటే 100నంబర్ కి కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ళ ఫోన్ కాల్స్, మేసేజ్‌లకు వాట్సాప్ కాల్స్‌కు సంప్రదించవద్దని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, హెల్మెట్ ధరించాలని, డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కోసం సీసీ కెమెరాలను అమర్చుకోవాలని ఈ విషయంలో పోలీసుల సహాకారం ఉంటుందని అన్నారు. భద్రతా పరమైన అంశాలలో సిసి కెమెరాలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ జగదీష్, పోత్కపల్లి ఎస్ఐ శ్రీధర్, కాల్వశ్రీరాంపూర్ ఎస్ఐ శ్రీనివాస్, జూలపల్లి ఎస్ఐ వెంకట కృష్ణ, సుల్తానాబాద్ ఎస్ఐలు అశోక్ రెడ్డి, మహిళా ఎస్ఐ వినిత, సిబ్బంది పాల్గొన్నారు.

## మున్సిపల్ సాధారణ సమావేశం



**కోరుట్ల, ప్రభాతవార్త**

పట్టణంలోని మున్సిపల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్య అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశం ద్వారా 40అంశాలను సభ్యులు ఆమోదం తెలిపారు. సెంట్రల్ మీడియంలో ఏర్పాటు చేసిన మొక్కలను డ్రిప్ పద్ధతి ద్వారానీటిని పోయుటకు రూ. 30లక్షలు, సె ంట్రల్ లైగింగ్ నిర్వాహణకు రూ. లక్షలు, 3వ వార్డులో వాగు వద ్ద మహాలక్ష్మీ గుడికి పోయే దారిలో కల్వర్టు నిర్మించుటకు రూ. 5లక్షలు, హరితహారం కార్యక్రమం నిర్వహించుటకు రూ. 12.30లక్షలు, మురికి కాలువల నుండి మురికి నీరు మద్దుల చెరువులో చేరకుండా కచ్చా కాలువ తీయుటకు రూ. 5లక్షలు, వర్షాల వల్ల రోడ్ల ఏర్పడిన గుంతలో మొరం పోయుటకు రూ. 3లక్షలు, 24, 26, 27, 30 వార్డులో కల్వర్టుల నిర్మాణం కోసం రూ.5లక్షలు, ఎస్‌బీయం నిధులు రూ. 133లక్షలతో స్లాటర్ హౌజ్ వద్ద పూర్తి సదుపాయాలు కల్పించుటకు కలెక్టర్ ఆమోదంకై పంపుటకు, యకీన్‌పూర్ ఎస్సారెస్పీ కెనాల పక్కన మట్టి రోడ్డు ఫార్మేషన్ చేయుటకు రూ. లక్ష, ముత్యాల వాడ వద్ద వర్షపు నీరు మళ్లించుటకు, తొలగించిన డివైడర్ తిరిగి నిర్మించుటకు రూ. లక్ష, భారీ వర్షాలకు సాయిరాంపుర కాలనీలో గల హిందూ స్మశాన వాటిక కాంపౌండ్ వాల్, ఫ్లోరింగ్, బర్నింగ్ ప్లాట్‌పామ్ తదితర ఏర్పాట్లను తిరిగి నిర్మించుటకు రూ. 30లక్షలు వంటి పలు అభివృద్ధి పనులకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సందర భ్ంగా ఎమె ్మల్యే విద్యాసాగర్‌రావు మాట్లాడుతూ భారీ వర్షాల కారణంగా పట్టణంలో చాలా నష్టం వాటిల్లిందన్నారు. పట్టణంలో ఏలాంటి అభివృద్ధి పనులను, వర్షాలతో దెబ్బతిన్న రోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ గడ్డమీది పవన్, కమీషనర్ అయాజ్, డిప్యూటీ డీఈఈ అభినయ్, ఏఈ లక్ష్మి, టీపీఓ ప్రవీణ్, జేఏఓ శివ, మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఓ తిరుపతి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ఆఫీస్ సిబ ్బంది పాల్గొన్నారు.

## నేదునూర్‌లో పౌరహక్కుల దినోత్సవం...

**తిమ్మాపూర్,ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం నేదునూర్ గ్రామంలో సర్పంచ్ వడ్లూరి శంకర్ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవం నిర్వహంచారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా జిల్లా ఎస్సీ.ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఎలుక అంజనేయులు హజరై మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలన్నారు. దళితులు అందరు చదువుకొని మంచి స్దాయికిఎదగాలని,ఎద్దైన సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి పౌరహక్కులు సాధనగా ఉపయోగపడుతాయని అన్నారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ వడ్లూరి వైస్ యంపీపీ ల్యాగల వీరారెడ్డి, శంకర్, ఉప సర్పంచ్ కాల్వ శ్రీనివాస్,ఎంపీటీసీ కనకం కొంరయ్య, యంపీడిఓ రవిందర్ రెడ్డి, ఆర్ఐ. అనిలా, ఏఎస్ఐ నజీముద్దిన్, ఏపియం కిరణ్, అంబేద్కర్ సంఘం నాయకులు అందే శంకర్‌నారాయణ, ఆంజనేయులు, అశోక్, రాజు, సుమలత, రాధ, భారతమ్మ పాల్గొన్నారు.

## అంటరానితనం మోసాలను వివక్షతను ఎదిరించేదే పౌర హక్కుల దినోత్సవం

**ఎమ్మార్వో రాంమోహన్**




**రామగిరి–ప్రభాతవార్త**

రామగిరి మండలం బేగంపేట గ్రామంలో రెవెన్యూ శాఖ ఆద్వర్యంలో సోమవారం రోజున పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి రామగిరి తహశీల్దార్ సిహెచ్.రాంమోహన్ ముఖ్య అతిథిగా హజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ అనాదిగా వస్తున్న అంటరానితనాన్ని రూపుమాపడానికి,దళితుల హక్కులు తెలియజేయడానికి, గ్రామంలో ప్రతి ఒక్కరు సోదర భావంతో మెలగడానికి, దళితులపై జరుగుతున్న అత్యాచారాలను మోసాలను అరికట్టడానికి ఉద్దేశించిన కార్యక్రమమే పౌర హక్కుల దినోత్సవం అన్నారు.కావున దళితులు మరియు దళిత జాతులు తమయొక్క హక్కులు వాటి అమలు తెలుసుకోని,అందరితో కలిసి మెలిసి ఉండాలని తమపై జరుగుతున్న అన్యాయాలను ఎదిరించాలని తద్వారా దళిత కులాలు మరియు జాతులు అభివృద్ది పథంలో నడుస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవి ప్రసాద్,సర్పంచ్,ఎంపిటిసి,ఆర్ఐ పాల్గొన్నారు.

## గుండారం గ్రామంలో డిఎల్‌పిఓ సందర్శన



**కమాన్‌పూర్–ప్రభాతవార్త**

వర్షాకాలం దృష్ట్యా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్దవహించాలని మంథని డిఎల్‌పిఓ టి.రాంబాబు అన్నారు.గుండారం గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే శానిటేషన్ పనులను వారు పరిశీలించారు.అనంతరం ఎంపీడీఓ కార్యాలయంలో కమాన్‌పూర్ మండల పంచాయతీ కార్యదర్శులకు ప్రత్యేక సమావేషం ఏర్పాటు చేసి శానిటేషన్ పై తగు చర్యలు తీసుకొనుటకు ఆదేశాలు జారి చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ విజయ్ కుమార్,ఎంపిఓ శేషయ్య సూరి మరియు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## చెక్‌డ్యామ్‌ను పరిశీలించిన అధికారులు

**వేములవాడరూరల్, ప్రభాతవార్త :**

బొల్లారం, లింగంపల్లి గ్రామాల మధ్య నిర్మించిన చెక్‌డ్యాంను డిఈ శ్రీనివాస్, ఏఈ సందీప్‌లు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ చెక్ డ్యాం నిర్మించి రెండు గ్రామాలకు ముప్పు తెచ్చుకున్నట్లు అయిందన్నారు. ఈ మధ్య కాలంలో అధిక వర్షాలు కొట్టడం వలన రైతుల భూములు కొట్టుకుపోయి తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. షేక్ ఖాజామియా, మహాముద, బుర్ర లక్ష్మీరాజాం, బైరి అంజయ్యలకు చెందిన భూమి కొట్టుకుపోవడం జరిగిందని, అదేవిధంగా బైరి అంజయ్య, బైరి దేవయ్య, బుర్ర నారాయణ, లక్ష్మిరాజం ఇండ్లు కొట్టుకుపోయే పరిస్థితి ఉందని అధికారులకు వివరించారు. స్మశాన వాటికకు శవాలను ఎత్తుకెళ్లలేని పరిస్థితి ఏర్పడిందని వెంటనే తమ సమస్యలను తీర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మాజీ సర్పంచ్ ఇరువాల మల్లేశం, వార్డు సభ్యులు లింగంపల్లి సర్పంచ్ సామ కవిత, తిరుపతి, హన్మాజీపేట సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బొల్లారం సర్పంచ్ సుద్దాల లచ్చయ్య, ఉపసర ్పంచ్ జూల భారతి, వార్డు సభ్యులు మురుగం శ్రీలత అనిల్, బుర్ర పర్శరాం, ఈసంపెల్లి రాములు, గుర్రం తులిశవ్వ, కాతుబండ అనిల్, షేక్ మహాముద పాల్గొన్నారు.



# వరద ఉధృతికి కొట్టుకుపోయిన విలాసాగర్ చెక్ డ్యాం

**- వందలాది ఎకరాలలో పంట నష్టం**

**- అధికారుల నిర్లక్ష్యంతోనే చెక్ డ్యాం కొట్టుకుపోయిందంటున్న స్థానికులు**



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం నీటి వనరులను నిల్వ ఉంచాలనే సంకల్పంతో విలాసాగర్ గ్రామంలో మానేరు వాగుపై (2016) వ సంవత్సరంలో తెలంగాణ ప్రభుత్వంలో ఉన్న అప్పటి ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ చొరవతో పది కోట్ల రూపాయల వ్యయంతో చెక్ డ్యాం నిర్మించారు. ఉపరితల ద్రోని ప్రభావంతో గత వారం రోజుల నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలతో మానేరుడ్యాం పూర్తిగా నీటితో నిండడంతో అధికారులు డ్యామ్ గేట్లను ఎత్తివేసి దిగువకు నీటిని వదిలిపెట్టారు. దీనితో పాటు కల్వల ప్రాజెక్టు గండి పడడంతో వరద నీటి ఉధృతి మరింత పెరిగి, మల్లారెడ్డిపల్లి గ్రామంలోని చెరువు మత్తడి తెగిపోవడంతో వరద నీరు ఉధృతి మరింత వేగవంతమై మానేరు వాగులో ప్రవాహం ఎక్కువ అవ్వడంతో ఆ తాకిడికి తట్టుకోలేక ఆదివారం రాత్రి చెక్ డ్యాం పూర్తిగా కొట్టుకుపోయి మానేరు వాగు పరివాహాక ప్రాంతాలలోని వందలాది ఎకరాలలో పంటలు పూర్తిగా కొట్టుకుపోయి ఇసుక మేటలు పెట్టాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరద నీటి ప్రవాహంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని అధికార యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించినట్లయితే ఈ ముప్పు వాటిల్లేది కాదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. వరద ప్రవాహంతో కొట్టుకుపోయిన పంటలకు ప్రభుత్వం, యంత్రాంగంలో పనిచేస్తున్న అధికారులు స్పందించి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. వరద నీటితో కొట్టుకుపోయిన చెక్డ్యాం ను కేడిసిసి బ్యాంక్ జిల్లా వైస్ చైర్మన్ పింగిళి రమేష్ సోమవారం ఉదయం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మానేరు సహజ సంపదను దోచుకుంటున్న ఎమ్మెల్యే దాసరి

**హాథ్ సే హాథ్ జోడో యాత్రలో గడప గడపకు విజయ రమణా రావు**





**ఓదెల, ప్రభాత వార్త :** మానేరు సహజ సంపదను ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి దోచుకుంటున్నారని టిపిసిసి ఉప అధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు ఆరోపించారు. హాథ్ సే హాథ్ జోడో కార్యక్రమంలో భాగంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లె పల్లెకు విజ్జన్న అనే నినాదంతో ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో టిపిసిసి ఉప అధ్యక్షులు, పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పాదయాత్ర చేశారు. ప్రజల కష్టాలను తెలుసుకుంటూ బిఆర్ఎస్, బిజెపి ప్రభుత్వాల నిరంకుశ పాలన వైఖరీని ఖండిస్తూ పేద ప్రజలతో మమేకమై సాగుతున్న గడప గడపకు కాంగ్రెస్ పార్టీ - పల్లె పల్లెకు విజ్జన్న పాదయాత్ర చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఓదెల మండలంలోని మానేరు పై నిర్మించిన చెక్ డ్యాంలు నాసిరకం పనుల వల్ల, స్థానిక ఎమ్మెల్యే అసమర్థత వల్ల కొట్టుకుపోవడం జరిగిందని, కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందని ఆరోపించారు. ఓదెల మండలంలోని గుండ్లపల్లి గ్రామంలో పాదయాత్రగా ప్రతి గడపకు వెళ్ళి వారి సమస్యలను అడిగి తెలుసుకుని ప్రజలతో అడుగులో అడుగు వేసుకుంటూ గుండ్లపల్లి గ్రామంలో పాదయాత్ర చేయడం జరిగిందని తెలిపారు. ఈ గ్రామంలో నేను పాదయాత్ర చేస్తుంటే అనేక సమస్యలు ప్రజలు మాకు వివరించడం జరిగిందని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మీకు ఎలాంటి సమస్యలు, ఇబ్బందులు రాకుండా ఉంటాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలందరికి అండగా నిలిచి గొప్ప సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి ఈ గ్రామానికి గానీ, మండలానికి గానీ పెద్దపల్లి నియోజకవర్గానికి గాని చేసిన అభివృద్ధి శూన్యం అని మండిపడ్డారు. ఈ ఎమ్మెల్యే మానేరు నుండి ఇసుక, మట్టి అమ్ముకునే విషయంలో ఉన్న ధ్యాస ప్రజలకు మేలు చేసే విషయంలో లేదని, బిజెపి ప్రభుత్వం నిత్యవసర ధరలు పెంచి పేద ప్రజల నడ్డి విరుస్తుందని తెలుపుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పేద ప్రజలకు ఇంటి నిర్మాణానికి రూ. 5 లక్షలు, రూ. 500లకే గ్యాస్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ, 4వేల పెన్షన్ మంజూరు చేసి ఆదుకుంటావనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, అంతటి అన్నయ్య గౌడ్, వినుపల ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ పుప్పాల శంకర్, పెద్దిరెడ్డి రవీందర్ రెడ్డి, కసిరెడ్డి మల్లరెడ్డి, ముక్కిన గణపతి రెడ్డి, పెద్దిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కేశవరెడ్డి తిరుపతి రెడ్డి, మల్లరెడ్డి, సుధాకర్ రెడ్డి, వీర రెడ్డి, ముక్కిస బుచ్చి రెడ్డి, రాంచందర్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాగిడి రవీందర్ రెడ్డి, అంబాల కొమురయ్య, సంపత్, గోసిక రాజేశం, చొప్పరి రాజయ్య, చింతం కుమార్ స్వామి, ఆళ్ళ సుమన్ రెడ్డి, నోముల సాగర్ రెడ్డి, బండ నిఖిల్, కంకణాల భాస్కర్ రెడ్డి, వినయ్, మద్దెల గట్టు యాదవ్, మహేందర్ రెడ్డి, సమ్మయ్య, గడిగొప్పుల సంతోష్, నాగపురి రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని, అలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్ లాల్, పెద్దపల్లి ఆర్డీఓ మధుమోహన్‌లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగాకలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇచ్చి ప్రజలు ఇచ్చిన అర్జిలను క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా అర్జిదారుని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తు దారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు, ప్రజలు తదితరులున్నారు.

# వచ్చిన ధరఖాస్తులను,వినతులను చీ పరిశీలించి పరిష్కరిస్తాం -జిల్లా కలెక్టర్ బి.గోపి



**కరీంనగర్ ప్రభాతవార్త:** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కారం దిశగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని జిల్లా కలెక్టర్ బి.గోపి తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారి నుండి 210 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని ఆమె తెలిపారు. సమస్యల పరిష్కారం కొరుతు వచ్చే అర్జీదారుల ద్వారా వారి సమస్యల గురించి తెలుసుకుంటూ, తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 210 దరఖాస్తులను స్వీకరించగా అందులో మున్సిపల్ కార్పొరేషన్‌కు సంబంధించినవి 34, కీరంనగర్ ఆర్డీఓ కార్యాలయానికి 10, తహసీల్దార్ కరీంనగర్ రూరల్ 10 ఫిర్యాదులుగా రాగా మిగిలిన శాఖలన్నింటికి కలిపి 156 ఫిర్యాదులను స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సహాయ శిక్షణ కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పో, కరీంనగర్ ఆర్డిఓ కే.మహేష్, మున్సిపల్ కమీషనర్ సేవా ఇస్లావత్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


# స్మార్ట్ సిటీ యా.. చెత్త సిటీ యా ..?

**- కాలువలోని మురుగునీళ్లు ఇండ్లలోకి వెళ్లి ఇబ్బందులు పడుతున్న ప్రజలు**

**-పట్టనట్లు వ్యవహరిస్తున్న మున్సిపల్ సిబ్బంది**

**-కలరా డెంగ్యూ, విష జ్వరాలు విజృంభిస్తున్నాయి**

**-అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలి: అంబటి జోజిరెడ్డి**



**కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త :** కరీంనరగ్ పట్టణంలోని ప్రధాన రోడ్లు మెరిపించి స్మార్ట్ సిటీ అంటూ, స్వచ్ఛ సర్వేక్షన్‌లో జాతీయ స్థాయిలో అవార్డు పొందామని పత్రిక ప్రకటనలో గర్వంగా చెప్పుకునే కరీంనగర్ మేయర్, కరీంనగర్ ఎమ్మెల్యే, మంత్రి అయిన గంగుల కమలాకర్ పదే పదే ఆయా సందర్భాల్లో చెపూతునే వస్తున్నారు. రోడ్ల పక్కన ఎక్కడ చేస్తూ అక్కడ చెత్త కుప్పలు పేరుకుపోయి ఉన్నాయని, కరీంనగర్ పట్టణంలో ప్రధాన రోడ్లు, చౌరస్తాలు ఉడ్చి శుభ్రం చేసి, క్లీన్ సిటీ, స్మార్ట్ సిటీ, స్వచ్ఛతలో నెంబర్ వన్ అని అంటారు. డెంగ్యూ, కలరా విష జ్వరాలు వ్యాపిస్తున్నాయని, కరీంనగర్ పట్టణ శివారు ప్రాంతాలైన సదాశివపల్లి, హౌసింగ్ బోర్డ్, అలుగునూర్, బొమ్మకల్, తీగల గుట్టపల్లి, ఆరేపల్లి, సీతారాంపూర్, రేకుర్తి, సాలెహ్ నగర్‌లో ప్రాంతాల్లో వర్షపు నీళ్ళు నిల్వ ఉండడం వల్ల ఈగలు, దోమలు ప్రభలుతున్నాయని, మురుగు నీటి కాలువల నిర్మాణం జరగలేదని, కొన్ని ప్రాంతాల్లో మురుగు నీళ్ల నిలిచి వారి ఇళ్లల్లోకి వెళ్ళుతున్నాయని, అయిన మున్సిపల్ సిబ్బంది గాని, నాయకులు గాని, అధికారులు కానీ పట్టించుకోవడం లేదని, సిటీలో కూడా అన్ని వాడల్లో వీధిలో కొట్టి చెత్తకుప్పల విపరీతంగా పేరుకుపోయిన చెత్తకుప్పల్లో పందుల మందలకు మందలే తిరుగుతున్నాయని, కార్పొరేటర్లు గాని, మున్సిపల్ సిబ్బంది గానీ పట్టించుకోవడం లేదని, మేయర్ పట్టించుకోవడం లేదని, వ్యాధులు, విష జ్వరాలు వ్యాపించక ముందు మురుగునీటి కాలువలలో నీరు నిల్వ ఉండకుండా మున్సిపల్ కమిషనర్ స్పందించి చర్యలు తీసుకోవాలని, కుప్పలను తొలగించాలని, పందులను నిర్మూలించాలని అంబటి జోజిరెడ్డి అన్నారు. సఫాయి కార్మికులు ఇటువంటి పరిస్థితుల్లో వాళ్ళు విధులు నిర్వహించకపోతే, శివారు గ్రామాలలో విష జ్వరాలు వ్యాపించి పిల్లలు, ప్రజలు చనిపోయే అవకాశాలు ఉన్నాయని, కావున సఫాయి కార్మికుల డిమాండ్లు ఒప్పుకొని పనిచేసేలా చేయాలని అంబటి జోజిరెడ్డి అన్నారు. డెండ్యూ జ్వరాలు గ్రామాల్లో ఇప్పటికే వ్యాపించాయని, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, గాంధీలో వైద్యం పొందుతూ కరీంనగర్ జిల్లాకు సంబంధించిన ఇద్దరు చనిపోయారని కూడా వార్తలు వచ్చాయని, కావున అధికారులు వెంటనే సరైన చ్యలు చేపట్టాలని ఆల్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు అంబటి జోజిరెడ్డి డిమాండ్ చేశారు.





# రైతులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలి

**- మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి**

**సైదాపూర్, ప్రభాత వార్త:**



రైతులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సైదాపూర్ మండలంలో పల్లె పల్లెకు ప్రవీణ్ అన్న గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా ప్రవీణ్ రెడ్డి సోమవారం సైదాపూర్ మండలం బొమ్మకల్ - గొల్లపల్లి గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... రైతుల శ్రేయస్సు కోరుకునేది కాంగ్రెస్ పార్టీనేనని, రైతులకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాలని గ్రామస్థులను కోరారు. మొట్టమొదటిగా ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, 24 గంటల కరెంటు ఇస్తున్నామని, బిఆర్ఎస్ ప్రభుత్వం అబద్ధం చెప్తుతుందని అన్నారు. ఉచిత విద్యుత్ విషయంలో జరిగే అవినీతి ఎక్కడ బయటపడుతుందో అని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి పైన బిఆర్ఎస్ బురద జల్లుతుందని అన్నారు. కావాలని దుష్ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. రైతులందరికి రుణ మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీ రైతులకు ఏకకాలంలో రూ. 2లక్షల ఋణమాఫీ చేస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హయంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు ఇస్తే వాటిని అగ్గిపెట్టేల్లా ఉన్నాయని బిఆర్ఎస్ పార్టీ నాయకులు విమర్శించారని, ప్రస్తుత బిఆర్ఎస్ పాలనలో హుస్నాబాద్ నియోజకవర్గంలో ఎన్ని డబుల్ బెడ్ రూంలు ఇచ్చారో చెప్పాలని అన్నారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు మహిళలకు, గ్రామస్థులకు, యువకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలి

**- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి**

**జమ్మికుంట, ప్రభాత వార్త:**

వరుసగా వారం రోజుల పాటు కురిసిన భారీ వర్షాలకు జిల్లా అంతట పెద్ద ఎత్తున పంట నష్టంతో పాటు ఇండ్లు కూలిపోయాయని వెంటనే అధికారులు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టపోయిన బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని మోత్కులగూడెం చౌరస్తాలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... సాధారణ వర్షపాతం కంటే అధిక వర్షపాతంతో పాటు లోయర్ మానేరు డ్యాం గేట్లు ఎత్తివేయడం, కల్వల ప్రాజెక్టు తెగిపోవడం కొన్ని చెరువుల మత్తడులు తెగిపోవడం మూలంగా మానేరు నది ప్రవాహం అధికం కావడం వల్ల నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన చెక్ డ్యాంలు కొట్టుకపోవడం మూలంగా పెద్ద ఎత్తున వేలాది ఎకరాల్లో పంటలకు ఇసుకమేటలు పెట్టాయని అన్నారు. ఇసుక మేటలు పెట్టిన ప్రాంతాలను రెవెన్యూ అధికారులు సర్వే చేసి రైతులకు హద్దులు నిర్ణయించి పంట నష్టపోయిన రైతాంగానికి ఎకరానికి 30వేల రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇండ్లు కూలిపోయిన వారిని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని, గృహలక్ష్మి పథకం కింద వెంటనే



ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చెక్‌డ్యాం, రహదారులను మరమ్మత్తులు చేయాలని, భారీ వర్షాలతో 10 లక్షల ఎకరాల పంటలు కొట్టుకుపోయాయని, వెంటనే రైతాంగానికి విత్తనాలు, ఎరువులు ఉచితంగా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జోన్ కార్యదర్శి శీలం అశోక్, చెల్పూరి రాములు, దొండిగారు సతీష్, కిషోర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ముత్యాల పోచమ్మ ఆలయ నిర్మాణానికి రూ. 1,11,116 విరాళం అందించిన భక్తుడు

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండల కేంద్రంలోని పురాతనమైన ముత్యాల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణానికి సింగపూర్ లో పౌరసత్వం కలిగి అక్కడే నివాసముంటున్న మల్యాల మండల కేంద్రానికి చెందిన ముదాం అశోక్ స్వప్న దంపతులు రూ. 1 లక్షా11వేల 116 ల విరాళాన్ని అందజేసినట్లు స్థానిక ముత్యాల పోచమ్మ ఆలయ పునర్నిర్మాణం కమిటికి చెందిన ఎల్లాల జనార్ధన్ రెడ్డి తెలిపారు. సింగపూర్ లో ఉంటూ స్వగ్రామం లోని పోచమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సహాయం అందించడానికి ముందుకు రావడం పట్ల నిర్మాణ కమిటి సభ్యులు పోచమ్మ తల్లి ఆశీర్వాదాలు ఉండాలని కోరుతూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తిప్పని రాజేశం, కోమటిపల్లి శ్రీనివాస్, చిరుత రాజశేఖర్, నల్ల మధు, గాండ్ల సుమన్, మారు మహిపాల్ పాల్గొన్నారు.

# నాంసానిపల్లిలో పౌర హక్కుల దినోత్సవం

**ఓదెల, ప్రభాత వార్త:**



ఓదెల మండలంలోని నాంసానిపల్లి గ్రామంలో ఎస్సి కమ్యూనిటి హాల్ లో పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్ మాట్లాడుతూ.... గ్రామాల్లోని ప్రజలు పౌర హక్కులపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని అన్నారు. ప్రజలకు తరచూ పౌర హక్కులపై అవగాహన పెంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోత్కపల్లి పోలీస్ సిబ్బంది శంకర్, సర్పంచ్ పోతుగంటి రామరాజు, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ప్రశాంత్, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

# నగరంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించండి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



రామగుండం నగరంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను పరిష్కరించాలని రామగుండం నగర కమీషనర్ జి.సుచరణ్‌ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల ఏడుకొండలు సోమవారం కలిసి కోరారు. కమీషనర్‌గా బాధ్యతలు చేపట్టిన సుచరణ్‌ను సోమవారం ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేషన్ పరిధిలో పేరుకుపోయిన సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బ తిన్న రోడ్లకు మరమ్మత్తులు చేపట్టాలని, నగరంలో పేరుకుపోయిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని, వర్షాకాలంను దృష్టిలో పెట్టుకొని వివిధ వ్యాధులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవాలని, మురికి కాలువలు డ్రైనేజీలలో పేరుకుపోయిన చెత్తా చెదారాన్ని తొలగించి, దోమలు, ఈగల నివారణకు చర్యలు చేపట్టాలని, డెంగీ, మలేరియా తదితర వ్యాధులు రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని కోరారు. ఆయనతోపాటు టిడిపి నాయకులు పెగడపల్లి రాజనర్సు, చిట్యాల అశ్విని, కీసరి రాజ్‌కుమార్ గౌడ్, రామగిరి రాజేశ్వరీ, సుందిళ్ల స్వామి తదితరులున్నారు.

# జర్నలిస్టుల పోస్ట్ కార్డుల ఉద్యమం

**ఓదెల, ప్రభాత వార్త:**

ఓదెల మండల జర్నలిస్ట్ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ కు పోస్ట్ కార్డుల ఉద్యమం నిర్వహించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, ఇల్లు మంజూరు, హెల్త్ కార్డుల హామీలను నేరవేర్చాలనే వినతులు తెలంగాణ రాష్ట్రంలో జర్నలిస్టులకు కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చాలని డిమాండ్ చేస్తూ టియుడబ్ల్యూజే(ఐజేయు) పెద్దపల్లి జిల్లా శాఖ అధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఓదెల మండల జర్నలిస్టులు పోత్కపల్లి పోస్ట్ ఆఫీస్‌లో పోస్టు కార్డులను రాసి సిఎం కేసీఆర్ కు పంపారు. జర్నలిస్టుల ముఖ్య సమస్యలైన ఇళ్ళ స్థలాలు, ఇండ్ల మంజూరు, హెల్త్ కార్డులను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని కోరుతూ సిఎం కేసీఆర్ కు జర్నలిస్టులు లేఖలను రాసారు. ఈ కార్యక్రమంలో మండల జర్నలిస్టులు ముత్యాల నర్సయ్య, రామినేని మృత్యుంజయం, నల్లగోని అనిల్ తో పాటు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూరాబాద్ వార్త

# అంజన్న సేవలో రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ పార్థసారథి

**మల్యాల, ప్రభాత వార్త:**



రాష్ట్ర ఎన్నికల సంఘం కమీషనర్ సి. పార్థసారథి సోమవారం తన కుటుంబ సభ్యులతో కలిసివచ్చి ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. కమీషనర్ రాక సందర్భంగా ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం ఆయనకు శ్రీ స్వామివారి శేషవస్త్రాన్ని కప్పి, తీర్థ ప్రసాదాలను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా కలెక్టర్ యాస్మిన్ భాషా, అదనపు కలెక్టర్ బిఎస్ లత, మల్యాల తహశీల్దార్ సుజాతలు కమీషనర్ మర్యాదపూర్వకంగా కలిసి బోకేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్యాల సిఐ బిల్లా కోటేశ్వర్, ఎస్ఐ తీగల అశోక్, ఆలయ ఏఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ సునీల్ తో పాటు అర్చకులు పాల్గొన్నారు.

# బాలికలు, మహిళ లోకానికి అండగా హెల్ప్‌లైన్ లు

**మల్యాల, ప్రభాత వార్త:**



మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు మహిళలను చైతన్యులను చేసేందుకు గాను అత్యవసర సేవలకు వారికి అండగా ప్రభుత్వం హెల్ప్‌లైన్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ కె. అశ్విని తెలిపారు. సోమవారం మల్యాల మండలం ముత్యంపేటలో అంగన్‌వాడీ టీచర్ల సెక్టార్ సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా మిషన్ శక్తి స్కీం, మహిళా సాధికారత 181, సఖి, 1098 చైల్డ్ హెల్ప్‌లైన్ తో పాటు చిన్నారులు, మహిళల హక్కుల కోసం వివిధ హెల్ప్‌లైన్ ల గురించి వివరించారు. మహిళా శిశు సంక్షేమ సేవలు సద్వినియోగం చేసుకోవాలని 60 సంవత్సరాలు దాటినా వయో వృద్ధులకు పింఛన్ రాకపోయినా, ఇంట్లో పిల్లలు తల్లిదండ్రులను సరిగా చూసుకోకపోయినా 14567 నంబర్‌కు ఫోన్ చేయాలని సూచించారు. అంతేకాకుండా వికలాంగుల పింఛన్లు సదరం సర్టిఫికేట్ల కోసం ట్రై సైకిల్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్న 145326 హెల్ప్ లైన్ నంబర్ కి ఫోన్ చేసి వివరాలు తెలపాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ పవిత్ర, జిల్లా మిషన్ కో ఆర్డినేటర్ అశ్వినితో పాటు నరేష్, హేమశ్రీ, గౌతమి పాల్గొన్నారు

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

**మల్యాల, ప్రభాత వార్త:**



మల్యాల మండల కేంద్రానికి చెందిన ఆధార్ సెంటర్ నిర్వాహకుడైన కొక్కుల వేణుగోపాల్ ఇటీవల ఆకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందగా సోమవారం బిజెపి నాయకులు, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుద్దాల దేవయ్య బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మల్యాల మండలం అధ్యక్షులు నేరెళ్ళ శ్రావణ్, ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం, కర్నూజ చక్రం పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో కుంటు పడ్డ విద్యా వ్యవస్థ

**- బిఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు నర్సింగ్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.

కఠారి కమీషన్ చేసిన సిఫార్సులను అమలు చేయకుండా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసే కుట్రలు పన్నుతోందని బహుజన సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జనగామ నర్సింగ్ అన్నారు. సోమవారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కెవిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి తిప్పారపు సురేష్‌తో కలిసి నర్సింగ్ మాట్లాడారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు బడ్జెట్లో విద్య కోసం 10శాతానికి పైగా నిధులు కేటాయిస్తుంటే తెలంగాణలో కేవలం 6శాతం లోపే కేటాయించడం సిగ్గు చేటని విమర్శించారు. 30శాతం నిధులు కేటాయిస్తేనే పేద విద్యార్థులకు మెరుగైన విద్య లభిస్తుందని కఠారి కమీషన్ సిఫార్సులు చేస్తే, కనీసం పట్టించుకోవడం లేదని అన్నారు. విద్య మిషన్ పథకంలో భాగంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నిధులు విడుదల చేసినప్పటికీ రాష్ట్ర వాటాను విడుదల చేయడంలో కెసిఆర్ విఫలం అయ్యాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. 33 జిల్లాల్లో విద్యా శాఖ అధికారుల నియామకం ఇంకా జరగలేదని, 2009 నుంచి విద్యార్థులకు ఫీజు



రీయంబర్స్‌మెంట్ మంజూరు చేయలేదని అసహనం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే మేల్కొని కార్పొరేట్ విద్యా సంస్థలు చేస్తున్న ఫీజు దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అంబాల రాజు, సామాజిక కార్యకర్త శ్రీనివాస్ రెడ్డి తదితరులున్నారు.

## నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం

**- ఎసిపి ఎడ్ల మహేష్**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బంధంపల్లి గ్రామంలో సోమవారం ఎసిపి మహేష్ ఆధ్వర్యంలో సిఐ అనిల్ కుమార్, ఎస్ఐ మహేందర్, 20 మంది పోలీసులతో కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించి, స్థానిక ప్రజలతో మాట్లాడారు. అనంతరం వాహన పత్రాలు లేని 40 బైక్‌లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎసిపి ఎడ్ల మహేష్ మాట్లాడుతూ నేరాల నిర్మూలన కోసమే కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత పోలీసు బాధ్యతని, గ్రామాల్లో కొత్త వ్యక్తులు, నేరస్తులు, షెల్టర్ తీసుకొని ఉంటే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడకూడదని, యువత చెడు అలవాట్లకు బానిసగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. గ్రామాల్లో ఎలాంటి సమస్యలున్న తమ దృష్టికి తీసుకు రావాలని, లేదా సమస్యలుంటే 100 నెంబర్‌కు కాల్ చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, మోసగాళ్ల ఫోన్ కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దని సూచించారు. ప్రతీ ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని అన్నారు. వాహనాలు నడిపే టప్పుడు తప్పకుండా హెల్మెట్ ధరించాలని సూచించారు. డ్రైవింగ్ లైసెన్స్ అందరూ కలిగి ఉండాలని అన్నారు. గ్రామాలలో మరింత స్వీయ రక్షణ కోసం సిసి కెమరాలను అమర్చుకోవాలని, ఈ విషయంలో పోలీసుల సహకారం ఉంటుందని, భద్రతాపరమైన అంశాలలో సిసి కెమరాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ఎసిపి పిలుపు మేరకు గ్రామంలోని 25 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చి అంగీకారం తెలపడం జరిగింది. వారిని ఎసిపి, పోలీస్ అధికారులు అభినందించారు. పెద్దపల్లి సిఐ అనిల్ కుమార్, పెద్దపల్లి ఎస్ఐ మహేందర్, మల్లేష్, ధర్మారం ఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

చందుర్తి, ప్రభాతవార్త.



అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను కేటాయించాలని, అలాగే ఆరోగ్య బీమా పథకాన్ని కూడా అమలు చేయాలని టియుడబ్ల్యూజెయు (ఐజెయు) చందుర్తి మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. సోమవారం చందుర్తి మండల కేంద్రంలో పోస్టు కార్డు ఉద్యమాన్ని నిర్వహించారు. పోస్ట్ కార్డులను సిఎం కెసిఆర్ ప్రగతి భవన్‌కు పోస్ట్ ద్వారా పంపారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె ఐజెయు మండల అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో జర్నలిస్టులు ముఖ్య భూమిక పోషించారని, అలాంటి జర్నలిస్టులు నేడు స్వరాష్ట్రంలో ఆరోగ్య సమస్యలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా వ్యవహరించే జర్నలిస్టుల ఆరోగ్య విషయంలో సత్వరమే ప్రభుత్వం స్పందించి జర్నలిస్టు హెల్త్ స్కీం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐజెయు జిల్లా ఉపాధ్యక్షులు లాండే ప్రసాద్, ప్రెస్‌క్లబ్ గౌరవ అధ్యక్షులు గొట్టే మనోహర్, గడ్డం తిరుపతి రెడ్డి, జర్నలిస్టులు పొంచెట్టి మహేష్, పత్తిపాక నాగరాజు, రాజూరి విష్ణు, నక్క యాకుబ్, బోట్ల వార్ శ్రీనివాస్, మేడిశెట్టి మధు, ఏనుగుల క్రిష్ణ, మ్యాకల కొమురయ్య, మోహినోద్దిన్, లింగాల లింగయ్య తదితరులున్నారు.

## నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండల కేంద్రంలో కస్తూర్బా పాఠశాలలో నాన్ టీచింగ్ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు చందుర్తి మండల విద్యాధికారి శ్రీనివాస దీక్షితులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పాఠశాలలో వంట మనిషి, సహాయ వంట మనిషి పోస్టులకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో స్థానికులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, వంట మనిషికి 10వ తరగతి, సహాయ వంట మనిషికి ఏడవ తరగతి ఉత్తీర్ణులై ఉండాలని అన్నారు. 18 నుంచి 45 సంవత్సరాల వయస్సులోపు మహిళలు నివాస ధ్రువీకరణ పత్రం, విద్యార్హత సర్టిఫికేట్లతో ఈ నెల 1వ తేదీ నుంచి 5వ తేదీ లోపు చందుర్తి మండల విద్యాధికారి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.

## పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

చందుర్తి, ప్రభాతవార్త.



ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. చందుర్తి మండలంలో ఇటీవల కురిసిన వర్షాలకు పలు గ్రామాలలో దెబ్బ తిన్న వరి, పత్తి పంటలను పరిశీలించి, నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి నివేదిక అందజేయాలని కోరారు. అలాగే తెగిపోయిన వంతెనలను, రహదారులను పునర్నిర్మాణం చేపట్టాలని, అలాగే ఇండ్లు కూలిపోయిన బాధితులకు పరిహారంతోపాటు వెంటనే డబుల్ బెడ్ రూంలు మంజూరు చేయాలని అన్నారు. మండల అధ్యక్షులు చింతపంటి రామస్వామి, ఎంపిటిసి మ్యాకల గణేష్, డిసిసి ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, యూత్ నియోజక వర్గ అధ్యక్షుడు ధర్మపురి శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులు సంతపురి బాలు, నాయకులు పులి సత్యం గౌడ్, దూది శ్రీనివాస్ తదితరులున్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలం ఓడేడు గ్రామానికి చెందిన కందుల నవ్య, బిక్కినేని సంతోష్ రావు ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు. వైద్య ఖర్చుల కోసం మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా కందుల నవ్యకు 22500 రూపాయలు, బిక్కినేని సంతోష్ రావుకు 23వేల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాలతో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి చంద్రమౌళి సోమవారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో గ్రామ యూత్ అధ్యక్షుడు దాసరి పవన్ కల్యాణ్, సీనియర్ నాయకులు కోటగిరి శ్రీనివాస్, బోయిని రాయనర్సు, సుదాడి సంపత్ రావు, మహమ్మద్ హుస్సేన్, తీగల సత్యనారాయణ రావు, అల్లాడి రాజు రావు, గౌరిశెట్టి సత్యనారాయణ, దాసరి లాలయ్య, చేరాల వెంకటేష్, అల్లాడి పాపారావు, బిక్కినేని ప్రభాకర్ రావు, రమేష్, కొలిపాక సమ్మయ్య, కందుల ఓదెలు తదితరులున్నారు.




## జిల్లా యూత్ కార్యదర్శిగా అనిల్

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం జిల్లా యూత్ కార్యదర్శిగా మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన గడ్డం అనిల్ గౌడ్‌ను నియమించినట్లు రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజి గౌడ్ నియామకపు పత్రాన్ని అందజేశారు. గత కొద్ది కాలంగా గీత కార్మికుల హక్కుల పట్ల అలుపెరగని పోరాటం చేస్తూ జిల్లా, రాష్ట్ర కమిటీ సభ్యులకు ఎల్లవేళలా అందుబాటులో ఉండుకుంటూ గీత కార్మిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ఆ సమస్య పరిష్కారంలో తనదైన శైలిలో ముందుకు దూసుకు వెళ్తున్న గడ్డం అనిల్ గౌడ్‌ను నియామకం చేసినట్లు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి జిల్లా యూత్ కార్యదర్శిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షుడు జాగిరి అంజి గౌడ్‌కు, తన నియామకానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు వేగోళం శంకర్ గౌడ్, రాష్ట్ర యూత్ సహాయ కార్యదర్శి, జిల్లా ఉపాధ్యక్షులు బూరుగు మహేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి రావుల రాజు గౌడ్, పాలకుర్తి మండల అధ్యక్షునికి కృతజ్ఞతలు తెలిపారు.

## కలెక్టరేట్ ముట్టడికి తరలిన ముత్తారం మండల గ్రామ పంచాయతీ కార్మికులు

ముత్తారం, ప్రభాతవార్త.



తమ డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న సమ్మె ముత్తారం మండలంలో సోమవారం కొనసాగింది. గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా సోమవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి జిల్లా సంఘం పిలుపునివ్వడంతో ముత్తారం మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులటు తరలివెళ్లారు. ఈ సందర్భంగా కారోబార్ల సంఘం మండల అధ్యక్షులు జక్కుల మల్లికార్జున్ మాట్లాడుతూ డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ కార్మికులు చేపడుతున్న నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించిన గ్రామ పంచాతీయ కార్మికులకు 19వేల రూపాయల వేతనం చెల్లించాలని, కారోబార్లను పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలని, మృతి చెందిన కార్మికునికి కుటుంబానికి 10లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు. తరలివెళ్లిన వారిలో ప్రభాకర్, తుంగాని శంకర్‌తోపాటు పలువురున్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

**- బియ్యం, ఆర్థిక సహాయం అందజేత**

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం ఓడేడు, అడవీ శ్రీరాంపూర్ గ్రామాల్లో భారీ వర్షాల వల్ల మానేరు ఉప్పొంగి పంట నష్టపోయిన, ఇళ్లలో నీరు చేరి నష్టపోయిన బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు, కాటారం పిఎసిఎస్ చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి సోమవారం పరామర్శించారు. వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. పంట పొలాల్లో పెట్టి ఇసుక మేటలను పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కొందరు బాధిత కుటుంబాలకు బియ్యంతోపాటు కొంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ప్రజలెవ్వరూ అధైర్యపడొద్దని, తెలంగాణ ప్రభుత్వం అందరికీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి నాగినేని జగన్మోహన్ రావు, సర్పంచ్‌లు సిరికొండ బక్కారావు, తుంగాని సమ్మయ్య, ఉప సర్పంచ్ భాను కుమార్, బిఆర్ఎస్ నాయకుడు అల్లాడి యాదగిరి రావు తదితరులున్నారు.

# బ్రిడ్జి నిర్మాణంలో అడుగడుగున కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

**- మాజీ మంత్రి సుద్దాల దేవయ్య**

రామడుగు ప్రభాతవార్త:



మండల కేంద్రంలో నాలుగేళ్లుగా నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణంలో అడుగడుగున కాంట్రాక్టర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని ఇందులో కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డ ప్రభుత్వం పెద్దల సహకారం సంపూర్ణంగా ఉండడంతోనే చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలు అవస్థలు పడే పరిస్థితి దాపురించిందని మాజీ మంత్రి సుద్దాల దేవయ్య విమర్శించారు. సోమవారం ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న మండల కేంద్రంలోని పాత బ్రిడ్జిని, మోతె వాగు బ్రిడ్జిలను బిజెపి కార్యకర్తలతో కలిసి సుద్దాల దేవయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల అవస్థలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం 7.90 కోట్ల రూపాయలను బ్రిడ్జి నిర్మాణానికి మంజూరు చేస్తే కాంట్రాక్టర్ ఇచ్చే కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డ ఇంజనీరింగ్ అధికారులు ప్రభుత్వ పెద్దలు తప్పుడు డిజైన్ చేసి బ్రిడ్జి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో బ్రిడ్జి నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం లభించకపోవడం మూలంగా నాలుగేళ్లుగా నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదని వివరించారు. ప్రతిఏటా భారీ వర్షాలు వరదలు వచ్చినప్పుడు తాత్కాలిక మరమ్మత్తులు చేస్తూ చేతులు దులుపుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వేగవంతంగా బ్రిడ్జి నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేయాలని, లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ అసెంబ్లీ కన్వీనర్ జిన్నారం విద్యాసాగర్, జిల్లా కార్యవర్గ సభ్యులు పొన్నం శ్రీనివాస్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పొచంపల్లి నరేష్, మండల ఉపాధ్యక్షులు అంబటి నర్సింగరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఎడవెల్లి రాజిరెడ్డి, రామ్ లక్ష్మణ్, మహేష్, వల్లపు చిరంజీవి, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## నేడు లక్కారంలో పౌర హక్కుల దినోత్సవం

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండలంలోని లక్కారం నేడు పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించడం జరుగుతుందని తహశీల్దార్ కె.వరదన్ ఒక ప్రకటనలో తెలిపారు. పౌర హక్కుల దినోత్సవంలో భాగంగా లక్కారంలో అంటరానితనం నిర్మూలన, ఎస్సీ, ఎస్టీలపై అత్యాచారాల నివారణతోపాటు పలు అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజలు, అంబేద్కర్ సంఘాల నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

## నేడు ముత్తారంలో జడ్పి చైర్మన్ పర్యటన

ముత్తారం, ప్రభాతవార్త.

నేడు ముత్తారం మండలంలో పెద్దపల్లి జడ్పి చైర్మన్, బిఆర్ఎస్ మంథని నియోజక వర్గ ఇన్‌ఛార్జి పుట్ట మధుకర్ పర్యటించనున్నారని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పోతిపెద్ది కిషన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భారీ వర్షాలతో నీట మునిగిన ఇండ్ల బాధితులకు, పంట నష్టపోయిన రైతు కుటుంబాలను జడ్పి చైర్మన్ పరామర్శించి, భరోసా కల్పిస్తారని తెలిపారు. మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు.

## బూజునూరులో పౌరహక్కుల దినోత్సవం

ప్రభాతవార్త, ఇల్లందకుంట ః



ఇల్లందకుంట మండలంలోని బూజునూరు గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని మండల తహసీల్దార్ కె.సురేఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చట్టాలపై, పౌర హక్కులపై ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, కుల మతాలకు అతీతంగా ప్రజలందరూ కలిసిమెలసి సోదరభావంతో జీవించాలని సూచించారు. దళిత కాలనీల అభివృద్ధి కొరకు ప్రభుత్వం కేటాయించిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, గ్రామ పాలకమండలి సభ్యులు, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు, వీఆర్ఏలు, ఆశ వర్కర్‌లు, అంగన్‌వాడీ టీచర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదు

పెగడపల్లి , ప్రభాతవార్త:



పౌరులందరు సమానులే అంటరానితనం ఉండరాదని సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి అన్నారు. మండలంలోని నామాపూర్ గ్రామంలో సోమ వారం అధికారులు పౌరహక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ కుల మత బేధాలు, అంటరానితనం ఉండరాదని, కుల మతాలకతీతంగా తారతమ్య బేధాలు లేకుండా పండుగలు నిర్వహించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పుల్లయ్య, ఆర్ఐ శ్రీనివాస్, ఉప సర్పంచ్ పెద్ది సంతోష్, నాయకులు రమణాకర్, వార్డు సభ్యులు, అంబేద్కర్ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెగిన చెక్ డ్యాంతో రైతులకు గుండె కోత

ఓదెల, ప్రభాత వార్త:



రూప్‌నారాయణ పేట సమీపంలో తెగిన చెక్ డ్యాంతో రైతులకు గుండె కోత మిగిలిందని గ్రామ సర్పంచ్ అంకం రమేష్ అన్నారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ అంకం రమేష్ విలేకరులతో మాట్లాడుతూ... మండలంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రూప్ నారాయణ పేట సమీపంలో మానేరు నదిపై 13 కోట్ల వ్యయంతో గత మూడు, నాలుగు సంవత్సరాల క్రితం నిర్మించిన చెక్ డ్యాం దాదాపు 35 నుంచి 40 మీటర్ల వరకు ఒక్కసారి తెగిపోయి అందులో ఉన్న నీరు ఖాళీ అవ్వడం చూసి రైతులకు గుండెకోత మిగిలిందని, చెక్‌డ్యాం నమ్ముకుని వేల ఎకరాల వరిపంటలు వేసుకున్న రైతులకు కన్నీరే మిగిలిందని అన్నారు. చెక్ డ్యాం నాసిరకంగా నిర్మించడం వల్లనే గండి పడడంతో ఇంతటి నష్టం వాటిల్లిందని చెక్ డ్యాం నిర్మాణ దశలోనే నాసిరకంగా నిర్మాణం జరుగుతుందని పలుమార్లు సదర్ కాంట్రాక్టర్ ను హెచ్చరించడం జరిగిందని అన్నారు. మాజీ ఎమ్మెల్యే విజయ రమణారావు కూడా సందర్శించి నాసిరకంగా నిర్మాణం పనులు జరుగుతుందని వారు హెచ్చరించారు. కానీ ప్రభుత్వం ఏ రోజు చెక్ డ్యాంలను పట్టించుకున్న పాపాన పోలేదని సదర్ కాంట్రాక్టర్ ఇష్టరీతిగా నాసిరకంగా నిర్మించారని, నిర్మాణం దశలోనే దీని స్థితిగతులు చూసే వారే కరువయ్యారని, కమీషన్లకు కక్కుర్తి పడి రైతుల ఉసురు పోసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం స్పందించి చెక్ డ్యాంను పునర్నిర్మాణం చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంకం రమేష్, సింగిల్ విండో డైరెక్టర్ బొంగోని శ్రీనివాస్ గౌడ్, రైతులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ పోటీల్లో పారమిత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

కరీంనగర్ ఎడ్యుకేషన్ ప్రభాతవార్త:



యూరోపియన్ సెంటర్ ఫర్ న్యూక్లియర్ రీసర్చ్ సంస్థ జెనీవా, స్విట్జర్లాండ్, జర్మనీ వారి ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ వివిధ రకాల ప్రాజెక్టుల సేకరణలో భాగంగా పారమిత పాఠశాల 10వ తరగతి విద్యార్థులు పంపించిన ప్రపోసల్ ప్రాజెక్ట్ స్వీకరించడం, ప్రశంసా పత్రాలు ప్రధానం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ తెలిపారు. ప్రదర్శనల్లో 63 దేశాల నుండి 379 అంశాలతో పోటీలో పాల్గొనగా అందులో భారతదేశం నుండి 5 టీంలు ఈ పోటీలో పాల్గొన్నాయి. అందులో పారమిత ఉన్నత పాఠశాల సమర్పించిన ఆంటీ హైడ్రోజన్ పార్టికల్స్ గురుత్వ త్వరణంలోని మార్పులను గణించడం అనే అంశంపై పంపించిన ప్రాజెక్టు అర్హత సాధించడం గర్వకారణంగా ఉందని పాఠశాల అధినేత డాక్టర్ ఇనుగంటి ప్రసాదరావు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పారమిత విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన అనుకర్ రావు, రశ్మిత, వినోదరావు, యు.ప్రసాద్, ఎం.వి.హనుమంతరావు, ప్రధానోపాధ్యాయులు బాలాజీ, ప్రశాంత్, కవితడి తిరుపతిరావు, ఓఎస్ గైడ్ టీచర్ బాలస్వాతి, సమన్వయకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## సహకార సంఘాన్ని సందర్శించిన డిజిఎమ్

చొప్పదండి ప్రభాతవార్త:



పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని నాబార్డు తెలంగాణ రిజనల్ కార్యాలయం నుండి డిజిఎం శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్‌వెల్మ మల్లారెడ్డి ముఖ్య కార్యనిర్వహణాధికారి కల్లెం తిరుపతిరెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. సంఘం కార్యాలయం, గోదాములు, ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్, బియ్యం అమ్మకాలు, బ్యాంకు లావాదేవీలపై వివరించారు. ఈ సందర్భంగా సంఘం పురభివృద్ధిని వివరించగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిడిఎమ్‌లు జయప్రకాష్, మనోహర్ రెడ్డి, డైరెక్టర్లు గుర్రం ఆనందరెడ్డి, నాంపెల్లి మల్లయ్య, కొన్న తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గుమ్లాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవం

చొప్పదండి ప్రభాతవార్త:



మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామంలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ఎంపిపి చిలుక రవీందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి స్వేచ్ఛకు ఇతరులతో సోదరభావంతో మెలగడానికి అభివృద్ధికి సమానత్వానికి హక్కులకై నిర్వహించే మంచి కార్యక్రమం పౌరహక్కుల దినోత్సవమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ స్వరూప, ఎస్ఐ ఉపేంద్రచారి, సర్పంచ్ అప్పిడి సౌజన్య శ్యాంసుందర్ రెడ్డి, ఎంపిటిసి బత్తుల లక్ష్మీనారాయణ, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ అరుణ్‌కుమార్, పంచాయితి కార్యదర్శి నాగరాజు, పలువురు దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు సకాలంలో టీకాలు వేయించాలి

రామడుగు ప్రభాతవార్త:



పశు పోషకులు పశువులకు ప్రాణాంతక గాలికుంటు వ్యాధి సోక కుండా నట్టల నివారణ టీకాలను వేయించు కోవాలని ఎంపిపి కలిగేటి కవిత లక్ష్మణ్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో గాలికుంటూ వ్యాధి టీకా నట్టల నివారణ కార్యక్రమాన్ని ప్రారంభించి సుమారు 500 పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పంజాల ప్రమీల జగన్‌మోహన్ గౌడ్, రామడుగు పశు వైద్యాధికారి అనిల్‌కుమార్, గోపాల్‌రావుపేట విఎల్ఓ గిరిధర్, పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఎసిఎస్‌లో రైతులకు అందుబాటులో ఎరువులు

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం (పారుపల్లి) ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో రైతులకు అందుబాటులో ఎరువులు ఉన్నాయని సింగల్ విండో చైర్మన్, కెడిసిసి బ్యాంక్ జిల్లా డైరెక్టర్ గుజ్జుల రాజిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. యూరియాకు 267 రూపాయలని, డిఎపికి 1350 రూపాయలని, 20-20-0-13కి 1100 రూపాయలని తెలిపారు. కావాల్సిన రైతులు ఆధార్ జిరాక్స్‌తో సంఘం కార్యాలయంలో ఉదయం 7గంటల నుంచి సాయంత్రం 5గంటల లోపు సంప్రదించాలని సూచించారు.

# వరదలతో నష్టపోయిన బాధితులను ఆదుకోవాలి

**- కలెక్టర్‌కు జిల్లా కాంగ్రెస్ నేతల వినతి**

వేములవాడ, ప్రభాతవార్త : వరదల వల్ల నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పట్టణంలోని పేదల ఇండ్లు, వేములవాడలోని బేడ బుడిగ జంగాల కాలనీ, తిప్పాపురంలోని సౌరాల కాలనీ, మల్లారం రోడ్డులోని కల్వర్టు సమీపంలో ఇల్లు నీట మునిగి పోయాయన్నారు. అంతేకాకుండా ప్రతి వర్షాకాలం కోనాయిపల్లిలోని బుడిగ జంగాల కాలనీలో ఇల్లు నీట మునుగుతున్నాయని వీటికి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. గుడిసెలో నివసించే పేద ప్రజలు పప్పు బియ్యం, ఇతర సామాగ్రి నీటిలో కొట్టుకుపోవడం వలన తినడానికి తిండి లేకుండా అయిపోయిందన్నారు. లక్ష్మీపూర్, అయ్యోరుపల్లి తదితర గ్రామాల్లో రైతులు వేసిన పంట పొలాల్లో కయ్యలు కోసి, బీటలు వారి నాటు వేసిన వరినార్లు సైతం కొట్టుకుపోయాయన్నారు. పత్తిప ంట సైతం కొట్టుకుపోయిందన్నారు.



నిర్లక్ష్యంగా రహదారుల నిర్మాణంతో వేములవాడ సబ్ స్టేషన్‌తో పాటు బాలానగర్, లక్ష్మీపూర్‌లో వ్యవసాయ పంట పొలాలు నీట మునుగగా అత్యవసర పరిస్థితి మేరకు రహదారులను ధ్వంసం చేశారన్నారు. వీటిని పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. పంట నష్టం అంచనావేసి రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవలని కోరారు.

# డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టాలి

**- మహాత్మా గాంధీ విగ్రహానికి బిజెపి కౌన్సిలర్ల వినతి**



వేములవాడ, ప్రభాతవార్త : ఇండ్లులేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరుతూ బిజెపి కౌన్సిలర్లు సోమ వారం మున్సిపల్ కార్యాలయం ముందు గల మహాత్మాగాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు, 20వ వార్డు కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగి తొమ్మిదేళ్ల గడుస్తున్నా మున్సిపల్‌శాఖ మంత్రి జిల్లా మంత్రి అయినప్పటికీ జిల్లాలో ఉన్న రెండు ప్రధాన పట్టణాల్లో ఒకటైన, తెలంగాణలో ప్రముఖ పుణ్య క్షేత్రమైన వేములవాడలో ఇప్పటి వరకు ఒక్క డబుల్ బెడ్‌రూం ఇంటి నిర్మాణం చేపట్టకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గతంలో పుర పాలక సంఘం సాధారణ సమావేశాల్లో జిల్లా మంత్రికి స్థానిక ఎమ్మెల్యే డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణం విషయంలో ఎన్నిసార్లు విన్నవించినా వారు చలించకపోవడం వల్లన భారీ వర్షాల కారణంగా ఇల్లులేని నిరుపేదలు అనేక ఇబ్బందులకు గురవు తున్నారన్నారు. ప్రభుత్వం మొద్దునిద్ర వీడి వెంటనే డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం చేపట్టాలని లేనిపక్షంలో బిజెపి పార్టీ పక్షాన ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు ముప్పిడి సునంద, రామతీర్థపు కృష్ణవేణి, అన్నారం ఉమా రాణి, గడ్డమీది లావణ్య, తిరుమల్‌రెడ్డి, కవితరెడ్డి, నాయకులు ముప్పిడి శ్రీనివాస్, అన్నారం శ్రీనివాస్, సుమంత్‌రెడ్డి, హరీష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు...

**- మీడియా సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి**

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కనుసన్నల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అధికారులు చోద్యం చూస్తున్నారని మున్సిపల్ కౌన్సిలర్ అన్నారం ఉమారాణి ఆరోపించారు. ఈ సందర్భంగా సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ వేములవాడలోని 9వ వార్డులో అనుమతులకు విరుద్దంగా అక్రమ భవనాల నిర్మాణాలు జరుగుతున్నా మున్సిపల్ అధికారులు చోద్యం చూస్తున్నారని, తెరవెనుక అక్రమ నిర్మాణాలకు సపోర్టు ఉండి కొందరు స్థానిక నాయకులు నడిపిస్తూ పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయని, అందువల్లే ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. వేముల శ్రీనివాస్ అనే యజమాని సెట్ బ్యాక్ లేకుండా రోడ్ అప్రోచ్ అయి,



రెసిడెన్షియల్ పర్మిషన్ తీసుకొని కమర్షియల్ నిర్మాణం చేపట్టారని ఆరోపించారు. ఈ మధ్య రెండు నెలల కాలంలో గుడికి కిలోమీటరు లోపు మూడవ అంతస్తులు నిర్మించినా పట్టించుకోకుండా ప్రభుత్వ ఆదేశాలను తుంగలోకి తొక్కుతున్నారన్నారు. ఇట్టి విషయంపై ఎమ్మెల్యే కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్‌రెడ్డి

వేములవాడటౌన్, ప్రభాతవార్త :



వేముల వాడ పట్టణంలోని బాలానగర్‌లో మంణించిన వేముల లింగవ్వ కుటుంబాన్ని బిఆర్ఎస్ సీని యర్ నాయకులు ఏనుగు మనోహర్‌రెడ్డి సోమ వారం పరామర్శిచి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆయన వెంట పొన్నం శ్రీధర్, చిందం భగవాన్, మహేష్, తదితరులు ఉన్నారు.

# మున్సిపల్ సాధారణ సమావేశం

వేములవాడ, ప్రభాతవార్త : వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి అధ్యక్షతన మున్సిపల్ సాధారణ సమావేశం నిర్వహించారు. ఎజెండాలో పొందుపరిచిన 28 అంశాలపై పాలకవర్గం సభ్యులతో చర్చించి ఇట్టి అంశాలను ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాధవి మాట్లాడతూ వేములవాడ పట్టణంలో మున్సిపల్ నుండి చేయబోయే పలు అభివృద్ది పనులపై చర్చించారు. కౌన్సిలర్లు పలు సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువస్తే అధికారులు సిబ్బంది నిర్లక్ష్యం చేయకుండా కౌన్సిలర్‌లు తెలిపిన సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జి కమిషనర్ సంపత్‌రెడ్డి, పబ్లిక్ హెల్త్ డిఈ తిరుపతి, ఏఈలు నరసింహస్వామి, నర్మద, పాలకవర్గం, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## వేములవాడ వార్త

# రహదారుల నిర్మాణం చేపట్టాలి

రుద్రంగి, ప్రభాతవార్త :



రుద్రంగి మండల కేంద్రంలో ప్రధాన రహదారి అధ్వాన్నంగా మారిందని వెంటనే నిధులు మంజూరు చేసి రహదారికి మరమ్మ తులు చేపట్టాలని డిసిసి కార్య దర్శులు చెలుకల తిరుపతి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి సోమ వారం ప్రజావాణిలో వినతిపత్రాన్ని అందించారు. డివైడర్ ఏర్పాటులో భాగంగా రోడ్డు చెడిపోయి అధ్వా న్నంగా మారిందని కలెక్టర్‌కు విన్న వించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పల్లి గంగాధర్, పిడుగు లచ్చిరెడ్డి, పరందాములు, దిలీప్, మణిసాయి తదితరులు పాల్గొన్నారు.

# భక్తుడు పోగొట్టుకున్న నగదు అందజేసిన ఆలయ ఎస్‌పిఎఫ్ పోలీసులు

వేములవాడటౌన్, ప్రభాతవార్త :




వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి దర్శనం నిమిత్తం విచ్చేసి డబ్బులు పోగొట్టుకున్న ఓ భక్తుడికి ఆలయ ఎస్‌పిఎఫ్ పోలీసులు డబ్బులు వెతికించి వారికి అందజేశారు. ఎల్లారెడ్డిపేట మండలం సింగారం గ్రామానికి చెందిన యాద రాములు అనే భక్తుడు కుటుంబ సమేతంగా ధర్మగుండంలో స్నానం చేసి వచ్చేసరికి 2500లు కనబడకపోవడంతో ఏమి చేయాలో తెలియక ఆలయంలో ఉన్న ఎస్పీఎఫ్ హెడ్ కానిస్టేబుల్ కుమారస్వామికి విషయం తెలిపాడు. వెంటనే స్పందించిన ఎస్‌పిఎఫ్ పోలీసులు పోగొట్టుకున్న 2500ల రూపాయలు వెతికి భక్తుడికి అందజేయడంతో ఆనందం వ్యక్తం చేశారు. వెంటనే స్పందించిన సిబ్బందికి ధన్యవాదాలు తెలిపాడు. ఈ కార్యక్రమంలో ఎస్పీఎఫ్ కానిస్టేబుళ్లు శ్రీధర్, ప్రవీణ్, హోంగార్డు శైలజ ఉన్నారు.

# పంట పొలాలను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన ఏఈవో...



**వేములవాడరూరల్, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా గత కొద్ది రోజులుగా కురిసిన భారీ వర్షాలకు రైతుల పంట పొలాలు తీవ్రంగా నష్టపోయాయి. దీంతో సోమవారం వేములవాడ ఏఈవో అనూష రూరల్ మండలంలోని ఎదురుగట్ల గ్రామంలోని పంట పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా తాము నష్టపోయిన పంట పొలాల వద్దకు రైతులు చేరుకొని అధికారికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. నష్టపరిహారం ప్రభుత్వం నుంచి వచ్చే విధంగా సాయం చేయాలని రైతులు కోరారు. వారివెంట గ్రామ సర్పంచ్ సోయినేని కరుణాకర్, గంగారెడ్డి, కనకయ్య, పిట్టల రవి, ప్రకాష్, పొన్నం లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# వరదల్లో నష్టపోయిన రైతాంగానికి బిఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుంది

మంథని - ప్రభాతవార్త

ఆకాల వర్షాలు వరదలతో మంథని మండలం అతలాకుతలమైందని గోదావరి, మానేరు నదుల ప్రభావంతో భారీ స్థాయిలో పంటపొలాలు దెబ్బతిన్నాయని దెబ్బతి పంటపొలాలకు నష్టపోయిన రైతన్నలకు బిఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ అండగా ఉండి ఆదుకుంటాడని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని మానేరు నది పరివాహక గ్రామాలైన గోపాల్‌పూర్,పెద్దఓదాల, చిన్న ఓదాల గ్రామాల్లో పర్యటించి వరదలతో ఇసుక మేటలు వేసిన పంటపొలాలను సందర్శించి వరదనీటిలో నష్టపోయిన వారిని ఆయన పరామార్శించారు. ఈ సందర్భంగా ఆయన మటా ్లడుతూ ఆకాల వర్షాలు వరదల మూలంగా మానేరు నది ఉప్పొంగి ప్రవహించటంతో డివిజన్‌లోని ముత్తారం మండలంలోని ఓడేడ్, అడవిశ్రీరాంపూర్, మంథని మండలం గోపాల్‌పూర్, చిన్నఓదాల గ్రామాల్లో దాదాపు 3వేల ఎకరాల మేరకు పంటపొలాలు పాడైపోయాయని ఆయన అన్నారు. దీనిలో గోపాల్‌పూర్ చిన్నఓదాల గ్రామాల్లో వెయ్యి ఎకరాలకు పైగా పంటపొలాల్లో ఇసుక బారీ స్థాయిలో ఇసుక మేటలు వేయటంతోనే రైతులకు ఎక్కువగా నష్టం వాటిల్లిందన్నారు. మానేరు తీరం వెంబడి ఉన్న ఇసుక క్వారీ నిర్వాహకులు పెద్దఎత్తున ఇసుక గుట్టలు వేయటంతో మానేరు వరదతో ఇసుక కొట్టుకపోయి పోలాల్లో ఇసుక మేటలు వేశాయన్నారు. మరికొన్ని చోట్ల ఇసుక గుట్టలతో ప్రవాహ వేగం తగ్గి నీరు పోలాల్లోకి గ్రామాల్లోకి చేరిందన్నారు. నష ్టపోయిన రైతులు అధైర్య పడవద్దని ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని రైతులకు నష్టం కలిగితే తట్టుకోలేదని తప్పనని సరిగా వారిని ఆదుకుంటాడని ఆయన అన్నారు. అదేవిధంగా మంథని మండలంలో ప్రభుత్వంతో పాటు ఇసుక క్వారీ నిర్వాహకులు కూడ కొంత మేరకు రైతులను ఆదుకోవాలనిన ఆయన కోరారు. ఇదిలా ఉండగా మంథని ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు నాలు సార్లు



ఎమ్మెల్యేగా రాష్ట్ర మంత్రి ఉన్న వ్యక్తి మంథని నియోజకవర్గంలోని తీర ప్రాంతాల్లో వరదలు రాకుండా చూసుకోవాల్సి న భాద్యత ఉన్నను పట్టించుకోకపోవటంతో నేడు ఈ పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రస్తుతం రాష్ట్ర మంత్రులుగా ఉన ్న కెటిఆర్, హరీష్‌రావు లాంటి వారి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందని శ్రీధర్‌బాబు మంత్రిగా ఉన్న సమయంలో మంథని నియోజకవర్గం ఎందుకు అభివృద్ధి చెందలేదన్నారు. అనాడు శ్రీధర్‌బాబు మానేరు గోదావరి నదీతీరాల్లో వరదలు రాకుండా ముందస్తుగా కరకట్టల నిర్మాణాలతు చేసి ఉంటే నేడు ఇలాంటి విపత్తు వచ్చేవి కాదనా ్నరు. అధికారంలో ఉన్న సమయంలో చేయని అభివృద్ధి మళ్లీ ఎమె ్మల్యేగా గెలిస్తే ఏం చేస్తాడని ఆయన ప్రశ్నించారు. వరదల్లో నష్టపోయిన రైతులు ఆందోళన చెందాల్సి న అవసరం లేదని రైతు పక్షపాతి కెసిఆర్ తప్పకుండా నష్టపోయిన రైతులకు న్యాయం చేస్తాడని అదేవిధంగా మంథని డివిజన్‌లో వరదల మూలంగా జరిగిన నష్టాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్, రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్‌కు నివేదిక రూపంలో అందిస్తానని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎక్లాస్‌పూర్ సర్పంచ్ చెన్నవేన సదానందం, మాజీ జడ్పీటీసీ దుర్గం మల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు బొంతల రాజు, శ్రీనివాస్, యాదగిరిరావుతో పాటు పలువురుపాల్గొన్నారు.

# ఆదర్శవంతమైన విప్లవ పార్టీ నేత పూనెం లింగన్న

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఆదివాసీ జాతి నుంచి విప్లవ పార్టీ నేతగా ఎదిగి వచ్చిన పూనెం లింగన్న ఆదర్శవంతమైన నాయకుడని సిపిఐఎంఎల్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అన్నారు. ప్రతిఘటనోద్యమ నేత, దళ కమాండర్ పూనెం లింగన్న వర్ధంతి సభ సోమవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూ లింగన్న లేని లోటు పూడ్చలేనిదని అన్నారు. ఈ కాలపు విప్లవ వీరుడు ఆయనని కొనియాడారు. లింగన్న ఆశయాలను చివరి దాకా కొనసాగించాలని, ఆదివాసీ గిరిజన ఉద్యమాన్ని బలంగా నిర్మించాలని పిలుపునిచ్చారు. పోడు రైతులందరికీ బేషరతుగా పట్టాలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, తోకల రమేష్, ఆడేపు శంకర్, తీగుట్ల రాములు, కలువల రాయమల్లు, రాజయ్య తదితరులున్నారు.

# బిటి రోడ్డుపై గుంతల పూడ్చివేత

గోదావరిఖని, ప్రభాతవార్త.



స్థానిక రీగల్ షూ మార్ట్ నుంచి అడ్డగుంటపల్లి అబ్దుల్ కలాం విగ్రహం వరకు బీటి రోడ్డుపై ఉన్న గుంతలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వ్యాపార కేంద్రాలైన లక్ష్మినగర్, అడ్డగుంటపల్లి, కల్యాణ్ నగర్ వ్యాపారస్తులు ప్రజలకు, తమకు ఎదురవుతున్న ఇబ్బందులపై రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్, మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ దృష్టికి ఈ విషయం తీసుకెళ్లగా వారు స్పందించారు. ఈ మేరకు రోడ్డుపై ఏర్పడ్డ గుంతల పూడ్చివేతను సోమవారం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యాపారస్తులు, ప్రజలు రామగుండం ఎమ్మెల్యే, మేయర్ కృతజ్ఞతలటు తెలిపారు. కాగా గుంతల పూడ్చివేత పనులను కార్పొరేటర్ బాలరాజ్‌కుమార్ పరిశీలించారు.

# ఉద్యోగం అన్నాక పదవీ విరమణ తప్పదు

## - సింగరేణి ఆర్జీ I జిఎం చింతల శ్రీనివాస్

గోదావరిఖని, ప్రభాతవార్త.



ఉద్యోగం అన్నాక పదవీ విరమణ తప్పదని సింగరేణి ఆర్జీ 1 జిఎం చింతల శ్రీనివాస్ అన్నారు. ఆర్జీ 1 జిఎం కార్యాలయంలోని ఫైనాన్ ్స డిపార్ట్‌మెంట్‌లో ఎజిఎం ఫైనాన్స్‌గా సేవలందించిన సంగెం రామక్రిష్ణ సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో జిఎం చింతల శ్రీనివాస్ పాల్గొని ఎజిఎం సంగెం రామక్రిష్ణ దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి, ఘనంగా సన్మానించి, జ్ఞా ాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన సేవలను కొనియాడారు. వారి శేష జీవితం కుటుంబ సభ్యులతో, సుఖ సంతోషాల నడుమ, ఆయురారోగ్యాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలోఎస్ఓటూజిఎం ఎం.రాంమోహన్, ఇన్‌ఛార్జి డిజిఎం నరేన్ చక్రవర్తి, సిఎంఓఎఐ ప్రతినిధి డి.శ్రావణ్ కుమార్, వివిధ యూనియన్ల నాయకులు ప్రవీణ్ కుమార్, సాయి రెడ్డి, ఆకుల హరిణ్, అధికారులు బంగారు సారంగపాణి తదితరులున్నారు.

# నూతన కలెక్టర్‌ను సన్మానించిన మాజీ సైనికులు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ముజమ్మిల్ ఖాన్‌ను సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా మాజీ సైనికుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మాజీ సైనికుల సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్.గంగరాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఈ.శ్రీనివాస్, శివ.సాగర్, సతీష్, భాస్కర్, ఎస్‌కె.నజీబ్, ఎం.అశోక్, సయ్యద్, కాశయ్య, బాసుదేవ్ షా, ఆంకం రవి, నర్సింహ, శివ ప్రకాష్, అబ్దుల్ వార్ తదితరులున్నారు.

# మంథని వార్త

## ఆకాల వర్షంతో నష్టపోయిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించిన చల్లా

మంథని రూరల్ - ప్రభాతవార్త



భారీ వర్షాలు వరదలతో నష్టపోయిన పలు కుటుంబాలను సోమవారం బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కాటారం సింగిల్‌విండో చైర్మన్ చల్లా నారాయణరెడ్డి పరామార్శించి వారికి ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని గోపాల్‌పూర్, చిన్నఓదాల గ్రామాల్లో ఆయన పర్యటించి వరదల్లో నష్టపోయిన పలుకుంటుబాలను పరామార్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో వరదలకు ఇండ్లలోని నీళ్లు చేరి నష్టపోయిన వారిని చేరదీసి అధైర్యపడవద్దని ముఖ్యమంత్రి కెసిఆర్ అందరికి అండగా ఉంటాడని ప్రభుత్వం నుండి సహాయం అందుతుందని ఆయన వారికి ధీమా ఇచ్చారు. ఈ సందర్భంగా వరద భాదితులు కిరాణసామాగ్రి, బియ్యం కొనుగోలు చేసుకోవవటానికి ఆయన పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించారు. ఆయన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

# మంథని అభివృద్ధిపైన ఎమ్మెల్యే శ్వేతపత్రం విడుదల చేయాలి

మంథని - ప్రభాతవార్త

మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు చేసిన అభివృద్ధిపైన నియోజకవర్గం ప్రజలకు శ్వేత పత్రం విడుదల చేయాలని అదేవిధంగా వరదల సమయంలో నాగెపల్లి గ్రామస్థులు ఎమ్మెల్యేను నిలదీసిన విధంగా ప్రతి ఒక్కరు నిలదీయాలని జడీ ్ప చైర్మన్ పుట్ట మధు అన్నారు. సోమవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని ప్రాంత ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేగా ఉంటూ ఈ ప్రాంతానికి ఏలాంటి అభివృద్ ్ద చేయని వారు పరామార్శలకు వస్తే గ్రామాల్లో ఎక్కడికక్కడే నిలదీయాలన్నారు. ఇటీవల వరదల సమయంలో నాగెపల్లి గ్రామంలో ఎస్సీ బిడ్డలు ఎమ్మెల్యేను నిలదీసిన తీరు అభినందనీయమన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకునని నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఎస్సీలు, బిసిలు ఎమ్మెల్యేను నిలదీయాలన్నారు. ఎమ్మెల్యేకు ప్రజలు వినతులు చేస్తే మా ప్రభుత్వం లేదని నేను ఏం చేయలేనని చెపుతున్నాడని అలాంటి వ్యక్తి ఎన్నికల్లో పోటీ చేయవద్దన్నారు. మంథని ఎమ్మెల్యేగా శ్రీదర్‌బాబు నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజల ముందు శ్వేత పత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మంథని సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ



గోదావరిఖని, ప్రభాతవార్త.

ఆర్ష ఫౌండేషన్ ఆధ్వర్యంలో రామగిరి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు విఎస్ఎ డెవలపర్స్ బల్మూరి సుమన్ రావు, అంజనీ పుత్ర ఎస్టేట్స్ సహకారంతో 300 మంది విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాగులను పంపిణీ చేశారు. విద్యార్థులు బుక్స్ తీసుకువెళ్లడానికి సరైన బ్యాగ్స్ లేకపోవడంతో ఆర్ష ఫౌండేషన్‌ను సంప్రదించగా, దాతల సహకారంతో ఈ బ్యాగ్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో విఎస్ఎ డెవలపర్స్ టీం ఎండి.వసీం, ఎస్.అజయ్‌కుమార్, ఎండి.మన్సూర్, ఎండి.తన్వీజ్, ఆర్.సాయికిరణ్, ఆర్ష ఫౌండేషన్ ఫౌండర్ బూడిద హర్ష, వెంకటేష్, వరుణ్, రవితేజ, మంజూ, అభయ్, వినయ్ తదితరులున్నారు.

## చందుర్తి మండలంలో చల్మెడ పర్యటన

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో సోమవారం చల్మెడ వైద్య విజ్ఞాన సంస్థ అధినేత, బిఆర్ఎస్ నేత చల్మెడ లక్ష్మినర్సింహ రావు పర్యటించారు. జోగాపూర్ గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన గుంటి నర్సయ్య, గుంటి రేణుక కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే కట్టలింగంపేట గ్రామానికి చెందిన గుడిపల్లి సతీష్ (36) అనారోగ్యంతో మృతి చెందగా, మల్యాల గ్రామానికి చెందిన కొలుకుల మధు ఇటీవల గుండె పోటుతో మృతి చెందగా, అదే గ్రామానికి చెందిన చిదార్ల దేవవ్వ పాముకాటుకు గురై మృతి చెందగా, పిట్ల కాశయ్య, ఉషయ్య, కట్కూరి లచ్చవ్వ అనారోగ్యంతో మృతి



చెందగా, వారి కుటుంబ సభ్యులను చల్మెడ లక్ష్మి నర్సింహ రావు పరామర్శించి, సంతాపాన్ని ప్రకటించారు. చల్మెడ వెంట మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రభాకర్ రావు, ఫ్యాక్స్ చైర్మన్ కిషన్ రావు, వైస్ ఎంపిపి అబ్రహం, ఎంపిటిసి రమేష్ రావు, నాయకులు చిలువేరి రవి తదితరులున్నారు.

## పరకాల ఎసిపి కిషోర్ కుమార్‌కు ఘన సన్మానం

పెద్దపల్లి, ప్రభాతవార్త.

ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో పరకాల ఎసిపి కిషోర్ కుమార్‌ను ఘనంగా సన్మానించారు. ఇటీవలే పరకాల ఎసిపిగా విధుల్లో చేరి, స్వగ్రామమైన ధర్మారం మండలం పత్తిపాక గ్రామానికి వచ్చిన ఎసిపి కిషోర్ కుమార్‌ను ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పరకాల ఎసిపిగా బాధ్యతలు తీసుకున్న కిషోర్ కుమార్‌కు పూలబొకే అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. స్వీట్స్ తినిపించారు. ప్రజా రక్షణే ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఎసిపి మరిన్ని ఉన్నత పదువులు అధిరోహించాలని నాయకులు అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు కురుమపల్లి సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, సీనియర్ జర్నలిస్ట్, పెద్దపల్లి జిల్లా ఎస్సీ,



ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి మధు, తెలంగాణ ఎస్సీ, ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆరెల్లి మల్లేష్, కాల్వ శ్రీరాంపూర్ మాజీ జడ్పిటిసి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు లంక సదయ్య, సీనియర్ జర్నలిస్ట్, సామాజిక కార్యకర్త తుంగ రాజ్‌కుమార్ తదితరులున్నారు.

# నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్

పెద్దపల్లి, ప్రభాతవార్త.

రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా, పేద వర్గాలకు చదువును దూరం చేసే నూతన జాతీయ విద్యా విధానం 2020ని రద్దు చేయాలని కోరుతూ నేడు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఛలో రాజ్ భవన్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జిల్లాల ప్రశాంత్, సీపల్లి రవీందర్‌లు తెలిపారు. ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో రాజ్యాంగ స్ఫూర్తికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విధానం తీసుకొని వస్తుందని, ప్రభుత్వ విద్యను నష్టం చేసి ప్రైవేట్ కార్పొరేట్ సెక్టార్‌లకు లాభం చేసే చర్యలను తీసుకుంటుందని అన్నారు. ఇందులోని అన్ని అంశాలకు నిరసనగా ఎస్ఎఫ్ఐ



నేడు ఛలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు ఆర్ల సందీప్, సహాయ కార్యదర్శి ఎరుకాల సాగర్, రాజ్‌కుమార్ తదితరులున్నారు.

# బీసీ హాస్టల్ పున ప్రారంభించాలని కలెక్టర్‌కు వినతి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

గంభీరావుపేట మండల కేంద్రంలో వెనుకబడుల తరగతుల వసతి గృహం పున ప్రారంభించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహ్మద్ హమీద్ సోమవారం సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి వినతి పత్రం సమర్పించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో భాగంగా వినతి పత్రాన్ని కలెక్టర్‌కు అందచేశారు. మండల కేంద్రంలో కేజీ టు పీజీ విద్యా ప్రాంగణం ప్రారంభం కావడంతో వివిధ ప్రాంతాల నుండి చాలా మంది విద్యార్థులు ఇక్కడి ప్రభుత్వ విద్యాలయాలలో ప్రవేశం పొందినట్లు వినతి పత్రంలో వివరించారు. స్థానికంగా బీసీ హాస్టల్ సదుపాయం లేక, దూర ప్రాంతాల నుండి వచ్చే అనేక మంది విద్యార్థులు



పలు ఇబ్బందులు పడుతున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రస్తుతం ఉన్న బీసీ హాస్టల్ తిరిగి పున ప్రారంభించాలని కలెక్టర్‌కు అందచేసిన వినతి పత్రంలో విజ్ఞప్తి చేశారు.

# వరద ఉధృతికి ధ్వంసమైన మల్లుపల్లి రోడ్డు

### శాశ్వత పరిష్కారానికి నోచుకోక ప్రతీ ఏటా గ్రామస్థుల అవస్థలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:

ఏళ్లు గడిచిన శాశ్వత మరమ్మత్తు పనులు చేపట్టకపోవడం ప్రాంత వాసులకు తిప్పలు తప్పడంలేదు. ప్రతి ఏటా ఇదే తంతయిన పట్టించుకున్న వారు కరువయ్యారని ప్రాంత ప్రజలు బాహటంగా విమర్శిస్తున్నారు. ఎడతెరపి లేకుండా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు లోతువాగు ఉదృతికి గంభీరావుపేట మండలం మల్లుపల్లి రోడ్డు ధ్వంసమయింది. వారం రోజులుగా గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. వరద దాటికి రోడ్డు ధ్వంసం కావడంతో పాటు, నాటు వేసిన వందల ఎకరాల పంట పొలాలు నీట మునిగి పొలాల్లో ఇసుక మేటలు వేశాయని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. వర్షాకాలం వచ్చిన ప్రతీ సంవత్సరం కురిసిన భారి వర్షాలకు లోతువాగు ఉప్పొంగి ప్రవహించి రోడ్డు తెగిపోవడం, పంట పొలాలకు నష్టం వాటిల్లడం ఆనవాయితీగా కొనసాగుతున్న ప్రాంత నాయకులు తమకేమి పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు బాహటంగా ఆరోపిస్తున్నారు. వరదలు వచ్చిన ప్రతీసారి రహదారి తెగిపోవడం రాకపోకలు నిలిచిపోవడం ఆ తదుపరి తాత్కలిక మరమ్మత్తులు చేస్తుండడంతో సరిపెడుతున్నారు కాని, శాశ్వత మరమ్మత్తు పనులు మాత్రం చేపట్టకపోవడంతో గ్రామం నుండి వెళ్లడానికి తిరిగి రావడానికి నానా అవస్థలు పడాల్సివస్తుందని ప్రజలు వాపోతున్నారు. పురాతన వంతెన పగుళ్లు బారి ప్రతీసారి గోరంటాల లోతువాగు ఉప్పొంగడం ద్వారా మల్లుపల్లి గ్రామ రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని లోతువాగుపై లోలేవల్ వంతెన నిర్మించి, పంట పొలాలకు నష్టం వాటిల్లకుండా తగిన మరమ్మత్తులు చేయాలని పలుమార్లు అధికారులకు, మంత్రి కెటిఆర్‌కు వినతిపత్రాలు అందచేసిన ఫలితం కనిపిండంలేదని ప్రాంత ప్రజలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇక వరద దాటికి నష్టం జరిగిన ప్రతీ ఏట అధికారులు సర్వే నిర్వహించి రాసుకపోవడానికే సరిపోతుండి, ఇప్పటీ వరకు ఏ ఒక్క రైతుకు పంట నష్టం వచ్చింది లేదని రైతులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

ధర్మపురి వార్త

## సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కు కార్పొరేటర్ వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం కార్పొరేషన్ 39వ డివిజన్ పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని పెద్దపల్లి కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌కు కార్పొరేటర్ జెట్టి జ్యోతి సోమవారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఎన్టీపీసీ రింగ్ రోడ్డు నుంచి ఆర్ఎఫ్‌సిఎల్ రైల్వే గేట్ వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయాలని అన్నారు. అదేవిధంగా ఎన్టీపీసీ సిఎస్ఆర్ నిధులతో కాజిపల్లి, మాతంగి కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని, రోడ్లు, వీధి లైట్ల సౌకర్యం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల వద్ద విద్యార్థులకు తాగునీటి సౌకర్యం కల్పించాలని, తదితర సమస్యలపై కలెక్టర్‌కు కార్పొరేటర్ ఈ వినతిని సమర్పించారు.

## పంట నష్టాన్ని పరిశీలించిన అధికారులు

రుద్రంగి, ప్రభాతవార్త :

రుద్రంగి మండల కేంద్రంలో వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలను వ్యవసాయ అధికారులు సోమవారం పరిశీలించారు. వరద ఉధృతితో రైతులకు జరిగిన నష్టాన్ని ప్రాథమికంగా అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిస్తామని వ్యవసాయ విస్తరణ అధికారి జ్యోతి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాగారం, గోలపులొద్ది, బతుకమ్మకుంట, నందివాగుల నుండి వచ్చిన వరదతో పలు పంట పొలాల్లో ఇసుక మేటలు నిలిచి రైతులు సాగు చేయడానికి అనుకూలంగా లేకుండా పోయిందన్నారు. రైతులకు జరిగిన నష్టాన్ని నమోదు చేసి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేకూరేలా చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి గ్రామశాఖ అధ్యక్షులు రాజిరెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 2 నుంచి పశు వైద్య శిబిరాలు

చందుర్తి, ప్రభాతవార్త.

చందుర్తి మండలంలో ఈ నెల 2 నుంచి పశు వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు చందుర్తి పశు వైద్య అధికారి నితిన్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. పశువులలో వచ్చే గాలి కుంటు వ్యాధి నివారణ కోసం పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ నెల 2న మర్రిగడ్డ, 3న నర్సింగాపూర్, 4న లింగంపేట, 5న మూడపల్లి, 7న గోస్కులపల్లి, 8న ఎన్గల్, 9న కొత్తపేట, 10న రామన్నపేట, 11న తిమ్మాపూర్, 16న బండపల్లి, 17న కట్టలింగంపేట, 18న మల్యాల, 19న జోగాపూర్, 21న కిష్టంపేట, 22న సనుగుల, 23న దేవుని తండా గ్రామాల్లో పశు వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

## పాఠశాల రహదారికి మరమ్మత్తులు

చందుర్తి, ప్రభాతవార్త.



చందుర్తి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలకు వెళ్లే రహదారికి సోమవారం గ్రామ సర్పంచ్ సిరికొండ ప్రేమలత శ్రీనివాస్ ఆధ్వర్యంలో మరమ్మత్తులు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి బురదమయంగా మారడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోగా, గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో మొరం పోసి రోడ్డును బాగు చేశారు.

## నాటిన మొక్కలు సంరక్షించాలి

గంభీరావుపేట, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభంత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంలో ప్రతీ ఒక్కరు భాగస్వాములయి నాటిన మొక్కలను సంరక్షించాలని గ్రామ సర్పంచ్ కటకం శ్రీధర్‌పంతులు అన్నారు. హరితహారంలో భాగంగా సోమవారం గంభీరావుపేట పంచాయతీ కార్యాలయంలో మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రంలోని విఓలకు మొక్కలను అందచేశారు. ప్రతీ ఒక్క విఓలు విధిగా నాల్గు మొక్కలు నాటాలని కోరారు. మొక్కలు నాటడంతోనే సరిపెట్టకుండా నాటిన మొక్కలను సంరక్షించాలని అన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ నాగరాజుగౌడ్‌లతో పాటు పంచాయతీ పాలకవర్గ సభ్యులు, విఓలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కరించాలి

**-అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్**

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కార మార్గం చూపాలని అదనపు కలెక్టర్లు బిఎస్ లత,టిఎస్ దివాకర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదా యంలోని ఆడిటోరియంలో నిర్వహిం చిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాలకు ఓర్చి వస్తారని,అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతోపాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు.ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ,సమస్యలను పరిష్కరించాలని అధికారులు ఆదేశించారు.కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 15 ఫిర్యాదులు,వినతులు వచ్చాయని,వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు,కలెక్టరేట్ పర్యవేక్షకులు,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

ఈవిఎం గోడౌన్‌ను పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సోమవారం తనిఖీ చేశారు. నెలవారి తనిఖీల్లో భాగంగా తహశీల్దార్ కార్యాలయం దగ్గర గల ఈవిఎం స్ట్రాంగ్ రూంను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, తాళం వేసి ఉన్న స్ట్రాంగ్ రూమ్ సీల్‌ను, సిసి కెమరాల గదిలోకి వెళ్లి కెమరాల పని తీరును పరిశీలించారు. అనుమతి లేనిది ఎవ్వరినీ లోనికి అనుమతించరాదని అధికా రులను, సెక్యూరిటీ గార్డులకు తెలిపారు. సెక్యూరిటీ గార్డుల డ్యూటీ సమయాన్ని అడిగి తెలుసుకున్నారు. అనంతరం తనిఖీ రిజిస్టర్‌లో జిల్లా కలెక్టర్ సంతకం చేశారు. కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు బండి ప్రకాష్, పెద్దపల్లి తహశీల్దార్ ఆర్.వెంకట లక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ప్రవీణ్, టెక్నికల్ సిబ్బంది ఉన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**

జమ్మికుంట, ప్రభాత వార్త:



పేద ప్రజల సంక్షేమమే సిఎం కేసీఆర్ లక్ష్యం అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట పట్టణంలోని పలు వార్డులలో అనారోగ్యానికి గురై ఆసుపత్రులలో చికిత్స పొందిన రోగులకు ఆసుపత్రిలో వైద్య ఖర్చులు వారికి భారం కాకూడదని తెలంగాణ ప్రభుత్వం వైద్య ఖర్చుల నిమిత్తం రోగులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి నియోజకవర్గంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్ళి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. పట్టణంలోని పలు వార్డులకు చెందిన 15 మంది లబ్ధిదారులకు సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను దాదాపు రూ. 8 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. అదే విధంగా జమ్మికుంట పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెయిన్ బో డయాగ్నోస్టిక్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు, మున్సిపల్ వైస్ చైర్పర్సర్ దేశిని స్వప్న కోటి, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, వార్డు కౌన్సిలర్లు పొనగంటి రాము, సారంగం, లావణ్య, భాస్కర్, రమేష్, శ్రీనివాస్, ఇతర కౌన్సిలర్లు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రదీప్, వెంకటేష్, వార్డు అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరిగతిన పరిష్కరించాలి

**- సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పకడ్బంది చర్యలు తీసుకోవాలి -జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సంబంధిత శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి 33 దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇటివల కురిసిన వర్షాలకు జిల్లా లో సీజనల్ వ్యాధులు ప్రలకుండా చర్యలు తీసుకోవాలని వైద్యాఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు.జిల్లాలో మొక్కలు నాటే కార్యక్రమం వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అధికారుకలు తెలిపారు.హరితహారం కింద నిర్దేశించిన లక్ష్యాలను అన్ని ప్రభుత్వ శాఖ సాధించాలని అన్నారు.జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో వాటర్ ట్యాంకులను అగస్ట్ 1న శుభ్రం చేయాలని అన్నారు.ప్రతి మంగళవారం,శుక్రవారం డ్రై డే,ఫ్రైడె నిర్వహించాలని అన్నారు. జిల్లా కేంద్రంతో పాటు పాటు వివిధ ప్రాంతాల నుంచి వ్యయ ప్రయాసల కోర్చి వస్తున్న ప్రజల సమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలన్నారు.ఫిర్యాదులను శాఖల వారిగా స్వీకరించి వాటి పరిష్కరానికి ప్రాధాన్యం ఇవ్వలని అన్నారు. ప్రజావాణిలో వస్తున్న ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని,తిరసరించిన పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారుడికి తెలియజేస్తు లిఖిత పూర్వకంగా వివరణ అందజేయాలన్నారు. అనంతరం తల్లి వారోత్సవాల పోస్టర్‌ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, వేములవాడ ఆర్డీవో పవన్ కుమార్,జడ్పి సిఈవో గౌతం రెడ్డి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిసిన ఎంపి ధర్మపురి అర్వింద్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను డిల్లీలోని వారి కార్యాలయంలో కలిసిన నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్.ఈ మధ్య కాలంలో బయటపడ్డ నిజామాబాద్ పార్లమెంట్ సెగ్మెంట్‌లో స్కీం ఫర్ స్పెషల్ అసిస్టెన్స్ టు స్టేట్స్ ఫర్ కాపిటల్ ఎక్స్ పెండిచర్/ఇన్వెస్ట్మెంట్ ద్వారా నిర్మితమైన పలు ప్రాజెక్టులకు డబుల్ బిల్లింగ్ సృష్టించి,కేంద్ర నిధులు స్వాహా చేసిన విషయాన్ని ఆయన మంత్రికి వివరించారు.రూ.5221 కోట్లు ఈ స్కీం ద్వారా కేంద్రం తెలంగాణకు అందించగా,వాటిపై కూడా విచారణ జరిపించాలని,రాష్ట్రవ్యాప్తంగా ఈ విషయమై విచారణ జరిపి,దోషులని తేలితే,కఠిన చర్యలుంటాయని తెలిపారు.



# లోక్ సభలో నిరసన గళం వినిపించిన పెద్దపల్లి ఎంపీ

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పార్లమెంట్ వర్షాకాల సమావేశాలలో భాగంగా లోక్ సభలో బిఆర్ఎస్ పార్టీ ఎంపీలు మణిపూర్‌లో జరుగుతున్న హింసాకాండపై చర్చ జరపాలని స్పీకర్ పోడియం చుట్టుముట్టి నిరసన తెలిపారు. ఇందులో భాగంగా పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత నిరసనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్‌లో జరుగుతున్న హింసా కాండపై చర్చ జరపాలని ఇప్పటికే వందలాది మంది అమాయక ప్రజలు ప్రాణం కోల్పోయారని, ఒక్క ఫోన్‌తో రష్యా ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపగలిగామని చెప్పుకుంటున్న బిజెపి నాయకులు స్వదేశంలో జరుగుతున్న హింసాకాండను ప్రధాని మోడీ ఎందుకు ఆపలేకపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎంపీలు నామ నాగేశ్వర్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, బిబి పాటిల్ తదితరులున్నారు.

# అడిషనల్ డీసీపీగా బాధ్యతలు స్వీకరించిన లక్ష్మీనారాయణ

కరీంనగర్ ప్రభాతవార్త:



కరీంనగర్ కమీషనరేట్ అడిషనల్ డిసివి (శాంతిభద్రతలు)గా ఏ.లక్ష్మీనారాయణ బాధ్యతలను సోమవారం స్వీకరించారు. డిఎస్పీగా హైదరాబాద్ సిఐడి విభాగంలో పనిచేస్తూ పదోన్నతిపై కరీంనగర్‌కు వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడును మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

**-ట్రాఫిక్ ఏసీపీగా సర్వర్ బాధ్యతల స్వీకరణ**



కరీంనగర్ ట్రాఫిక్ విభాగంగా ఏసీపీగా సర్వర్ సోమవారం బాధ్యతలను చేపట్టారు. అనంతరం ఆయన పోలీస్ కమీషనర్ ఎల్.సుబ్బరాయుడును మర్యాద పూర్వ కంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు.

# ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు

**-ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు**

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



ఇటీవల కురిసిన ఆకాల వర్షాలతో ధ్వంసమైన రోడ్లతో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టాలని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు అధికారులకు ఆదేశించారు. ఎడతెరిపి లేకుండా ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో దెబ్బతిన్న రోడ్లకు త్వరితగతిన మరమ్మత్తులను చేపట్టి ప్రజలకు అసౌకర్యం కల్గకుండా చూడాలని అధికారులకు కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఆదేశాలు జారీ చేశారు. సోమవారం మెట్‌పల్లి మండలంలోని రంగారావుపేట కెసిఆర్ తండా, ఎఎస్సార్ తండా, పాటిమీది తండాల గ్రామాలలో ఎంపిపి మారు సాయిరెడ్డితో కలిసి ఎమ్మెల్యే పర్యటించారు. భారీ వర్షాల కారణంగా ఆయా గ్రామాలలో దెబ్బతిన్న రోడ్లను, వరద నీటి ప్రవాహానకి కోతకు గరైన కల్వర్టలను పరిశీలించారు. అనంతరం ఆయా గ్రామాలతో పాటు మెట్లచిట్టాపూర్ గ్రామాలలో వరద నీటికి మునిగి దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. రంగరావు పేట శివారులో నూతనంగా నిర్మిస్తున్న బ్రిడ్జి లేవల్ పెంచకపోవడంతో పంట పొలాలు కొట్టుకుపోతున్నాయని గ్రామ రైతుల సమస్యను ఎమ్మెల్యేకు వివరించారు. స్పందించిన ఎమ్మెల్యే నిర్మిస్తున్న బ్రిడ్జి పొడవును పెంచి దాటి వెంట సైడ్‌వాల్‌ను ఏర్పాటు చేయడానికి అవసరమైన నిధులకు కోసం అంచనా విలువలను తయారు చేయాలని సంబంధితాధికారులకు సూచించి పనులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్రాగు చేసిన పంటలు దెబ్బతిన్న, చెరువులకు, కాలువలకు ఏర్పడిన గండ్లు, కొట్టుకుపోయిన దెబ్బతిన్న రోడ్లు, కూలిన విద్యుత్ స్థంభాలు వంటి సమస్యలు శాఖల వారీగా జరిగిన ప్రమాదాలు, నష్టంపై క్షేత్రస్థాయి సర్వే చేసి సమగ్ర వివరాలు నమోదు చేయాలన్నారు. అన్నింటిని క్రోడికరించి జరిగిన నష్టంను ఆయా శాఖల అధికారులంత సమన్వయంతో పని చేసి అంచనా వేసి నివేదికను అందించాలని సూచించారు. అవసరమైన మరమ్మత్తులు త్వరితగతిన చేపట్టాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పర్యటనలో పాల్గొన్న వారిలో సర్పంచ్‌లు, నాయకులు, రైతులు, గ్రామస్థులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.